AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
బుధవారం 9, జూలై 2025
సంపుటి : 15
సంచిక : 246
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్




# నీళ్లు ఆంధ్రాకు నిధులు ఢిల్లీకి

వివరాలు 2లో..

- మాట తప్పడం రేవంత్‌కు అలవాటే
- ఆరు గ్యారంటీలు..

420 హామీలతో మోసం

- మాజీ మంత్రి కేటీఆర్

తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాల కోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు.

# యూరియా కొరతను తీర్చండి



వార్త 2లో

జహీరాబాద్ ఇండస్ట్రియల్ పార్క్‌కు సహకరించండి

హస్తినలో సీఎం రేవంత్



న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ- అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయాయరు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి. నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మా ఒత్తిడితోనే నీటి విడుదల

వార్త 2లో

కల్వకుర్తి మోటార్ల ఆన్ బిఆర్ఎస్ విజయం

మాజీ మంత్రి హరీష్ రావు

ఎట్టకేలకు కల్వకుర్తి మోటార్లు ఆన్ చేసి నీళ్లు విడుదల చేయడం బిఆర్ఎస్ , కెసిఆర్ విజయం అని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ నిలదీస్తే గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో కదలిక రాదా..తాము ప్రశ్నిస్తే తప్ప రైతుల నీటి సమస్యలు గుర్తు రావా..అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు.

వార్త 2లో





# రైల్‌రోకో ట్రైలర్ మాత్రమే

42 శాతం బిసి రిజర్వేషన్లపై కవిత

వార్త 2లో



వార్త 2లో

# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ



# కేటీఆర్ డ్రామాలు కట్టిపెట్టాలి

చర్చించాలంటే అసెంబ్లీకి రావాలి

దమ్ముంటే కేసీఆర్‌ని తీసుకుని రా

కేటీఆర్ వ్యాఖ్యలపై

మండిపడ్డ కాంగ్రెస్ నేతలు

వార్త 8లో

# శాంతియుతంగా బోనాల జాతర

## మంత్రి పొన్నం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్తు, జలమండలి ఇతర విభాగాల అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు- పూర్తి చేయాలని సూచించారు. అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన ÷-లపై ఓవర్, సర్వీస్ రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరపున మంత్రులు పట్టు- వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దొంగతనాలు, శాని- టైజేషన్, మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు-కు మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పోలీసు ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.






వార్త 2లో

# సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు

# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

## నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల ప్రతినిధి బృందం మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామితో సమావేశమయ్యారు. శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ దాన కిషోర్, తదితరులు పాల్గొన్నారు.ఈ బృందంలో శ్రీమతి బియాంకా మరియా కుంజ్, శ్రీమతి డిజెజ్నా హర్టిక్, అబ్దుల్‌రహ్మాన్ అల్తాహ్లాహ్ పాల్గొన్నారు. వీరితో పాటు- ఏఒ ఇండియా నుండి సీనియర్ ప్రతినిధులు కూడా ఉన్నారు. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఉమ్మడి చొరవ అయిన ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఉంది. జర్మనీ అంతటా ఉన్న ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలలో తెలంగాణ నుండి అర్హత కలిగిన నర్సులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్, ఇతర రంగాలకు, ముఖ్యంగా జర్మనీ ఆస్బిల్‌డంగ్ ప్రోగ్రామ్ కింద ఐటీఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఇటువంటి అంతర్జాతీయ సహకారాలను విస్తరించడం యొక్క ప్రాముఖ్యతలను తెలియజేశారు. సహకారానికి కొత్త మార్గాలను ప్రారంభించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. సంస్థ భవిష్యత్తులో ఇటు-వంటి ప్రాజెక్టులను చురుకుగా కొనసాగి అమలు చేస్తుందని తెలిపారు. ప్రస్తుత నియామక పక్రియలో భాగంగా ప్రతినిధి బృందం జూలై 9 నుండి 17 వరకు బేగంపేటలోని పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సుల ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జూలై 2024లో ఇంటర్వ్యూ చేయబడిన 2024 బ్యాచ్ కింద ఎంపికైన నర్సులు ఇ1-స్థాయి జర్మన్ భాషా శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. వీసా, డిప్లాయ్‌మెంట్ ఫార్మాలిటీ-లు పూర్తయిన తర్వాత అక్టోబర్-నవంబర్ 2025 నాటికి జర్మనీకి వెళ్తారని తెలిపారు. బృందం సందర్శనలో భాగంగా, తార్నాకలోని నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులతో కూడా కలిసారు, అక్కడ వారు జర్మనీలో భారతీయ నర్సులకు తగు జీతంతో పాటు- ఇతర ప్యాకేజీలు, కుటుంబ వీసా స్పాన్సర్‌షిప్, దీర్ఘకాలిక సెటిల్‌మెంట్ ఎంపికలతో సహా విస్తారమైన కెరీర్ అవకాశాలను వివరించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌కు విద్యార్థులు, అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, ప్రభుత్వం అందిస్తున్న అంతర్జాతీయ అవకాశాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విదేశీ కెరీర్ మొబిలిటీని ప్రోత్సహించడంలో, స్థిరమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు, నైతిక నియామక కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని నైపుణ్యం కలిగిన యువతకు ప్రపంచ ఉపాధి మార్గాలను తెరవడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

# సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నగరంలోని పాతబస్తీ సిటీ సివిల్ కోర్టు ప్రాంగణంలో మంగళవారం ఉదయం బాంబు బెదిరింపు ఫోన్ కాల్ కలకలం సృష్టించింది. ఈ ఘటనతో కోర్టు పరిసరాల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. భద్రతా దళాలు, పోలీసులు అప్రమత్తమవుతూ, కోర్టులోని అన్ని కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ఫోన్ కాల్ వస్తూనే అధికారులు ఎలాంటి ప్రమాదం జరుగకుండా అతి వేగంగా స్పందించారు. చీఫ్ మెజిస్ట్రేట్ కోర్టును వెంటనే ఖాళీ చేయించి, తనిఖీలకు అనుమతిని ఇచ్చారు. అనంతరం కోర్టు ప్రాంగణంలోని అన్ని కోర్టులను మూసివేసి, అక్కడ ఉన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కేసుల కోసం వచ్చిన ప్రజలను వెంటనే బయటకు పంపించారు. బాంబు బెదిరింపుతో అప్రమత్తమైన బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లు సిటీ- సివిల్ కోర్టు ప్రాంగణానికి చేరుకొని తనిఖీలు ప్రారంభించాయి. ప్రతి కోణాన్ని సమీక్షిస్తూ, కోర్టు భవనం అంతటా జాగ్రత్తగా తనిఖీలు చేపట్టారు. కోర్టు సమీపంలోని పాత సీపీ కార్యాలయం ఉండటంతో భద్రతను మరింత కఠినంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ అనూహ్య ఘటనపై అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ, ఫోన్ కాల్ ఉద్భవించిన మూలాన్ని గుర్తించే పనిలో ఉన్నారు. ఈ బెదిరింపు కాల్ నకిలీగా ఉందా లేదా వాస్తవమైనదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. స్థానికులు, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగుల్లో భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఇలాంటి భద్రతా బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్‌లో కోర్టుల భద్రతపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

# రైల్‌రోకో ట్రైలర్ మాత్రమే

## 42శాతం బిసి రిజర్వేషన్లపై కవిత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే ఒక్క రైలు చక్రాన్ని కూడా ముందుకు కదలనివ్వబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. తెలంగాణలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేస్తున్న మోసానికి నిరసనగా, బిసి బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ నెల 17వ తేదీన రైల్ రోకో నిర్వహిస్తున్నట్లు- ప్రకటించారు. రైల్ రోకో కేవలం -ట్రైలర్ మాత్రమేనని, బిల్లును ఆమోదించకపోతే భవిష్యత్తులో నిరవధికంగా రైల్ రోకోను నిర్వహిస్తామని హెచ్చరించారు. బిసి రిజర్వేషన్ల బిల్లుపై మంగళవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి కవిత మాట్లాడారు. రైల్ రోకోకు మద్దతు, బిసి రిజర్వేషన్ల అమలు విషయంలో అన్ని పార్టీలకు లేఖలు రాస్తానని తెలిపారు. తాము ఒబిసిని అని చెప్పుకునే ప్రధాని మోదీకి ఆ వర్గాలకు న్యాయం చేసే అవకాశం లభించిందని, తెలంగాణ అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో అమలవుతున్న 69 శాతం రిజర్వేషన్ల తరహాలో తెలంగాణ బిసి బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని ప్రతిపాదించారు.

# మా ఒత్తిడితోనే నీటి విడుదల

## కల్వకుర్తి మోటార్ల ఆన్ బిఆర్‌ఎస్ విజయం

## మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎట్టకేలకు కల్వకుర్తి మోటార్లు ఆన్ చేసి నీళ్లు విడుదల చేయడం బిఆర్‌ఎస్ , కెసిఆర్ విజయం అని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. బిఆర్‌ఎస్ నిలదీస్తే గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో కదలిక రాదా..తాము ప్రశ్నిస్తే తప్ప రైతుల నీటి సమస్యలు గుర్తు రావా..అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రేవంత్‌రెడ్డి రైతుల నోరు కొడుతున్నారు.. కడుపు కొడుతున్నరు అంటే గాని ఆలోచన రాదా..లక్షలాదిగా రైతులతో తరలి వచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటే గాని చలనం ఉండదా..? అని నిలదీశారు. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరదను ఒడిసిపట్టాల్సింది పోయి, విడిచిపెట్టడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఇకనైనా రాజకీయకక్ష సాధింపు చర్యలపై దృష్టి పెట్టడం మానేసి రైతాంగంపై దృష్టి సారించాలని హితవు పలికారు. కల్వకుర్తి వలే, కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి, రిజర్వాయర్లు నింపి పొలాలకు నీళు మళ్లించాలని బిఆర్‌ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. ఉపాధి హమీ ఎపిఒలకు మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం శోచనీయం అని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. చేసిన పనికి వేతనాలు రాక ఉపాధి హమీ సిబ్బంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ కుటు-ంబ పోషణ భారమై సతమతమవుతుంటే ఈ ప్రభుత్వం పట్టనట్లు- వ్యవహరించడం దుర్మార్గం అని ఎక్స్ వేదికగా మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి మనోవేదనకు గురై ఉపాధి హామీ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రావడం విచారకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.

# నీళ్లు ఆంధ్రాకు నిధులు ఢిల్లీకి

## మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

## ఆరు గ్యారంటీలు.. 420 హామీలతో మోసం

## మాజీ మంత్రి కేటీఆర్






**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంశాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే÷-చీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్దంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు. రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చుని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు. సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.

# యూరియా కొరతను తీర్చండి


## జహీరాబాద్ ఇండస్ట్రియల్ పార్క్‌కు సహకరించండి

## హస్తినలో సీఎం రేవంత్



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ- అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయా÷-యరు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ- అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## . టిడబ్ల్యూజెఎఫ్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన మాజి ఎమ్మెల్సీ కొండా మురళి

**వరంగల్, అక్షిత బ్యూరో**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నూతన కమిటీ మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును తన నివాసం రాంనగర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగించమని ఇచ్చారు. ఈ సందర్భంగా తనను కలిసిన జర్నలిస్టులతో కొండా మురళి మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు అవినీతి పెరిగిపోతుందని దానిని అరికట్టేందుకు మీడియా ప్రధాన భూమిక పోషించాలని ఈ సందర్భంగా రాజకీయాలు ఏమున్న



ప్రజల క్షేమం కోరి జర్నలిస్టులు ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు తట్టి లేపాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని డబుల్ బెడ్ రూములు విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకొని అందజేస్తామని అన్నారు. జర్నలిస్టులకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఈ సందర్భంగా కొండ మురళి జర్నలిస్టులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు జక్కుల విజయకుమార్ బొట్ల స్వామి దాస్, కమిటీ సభ్యులు కోశాధికారి బానోత్ సురేష్, ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్, ఉప కార్యదర్శి భావాండ్ల పెల్లి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షుడు స్వామినాథన్, సాదిక్, జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్లేశం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పాలడుగుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని దేశాయిపేట

## గోకె వెంకటేష్ బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



బెటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ దేశాయిపేట లో ఎక్కడ చూసినా సమస్యలే ట్రాన్స్ కో అధికారుల నిర్లక్ష్యం వలన దేశాయిపేట లో ట్రాన్స్ఫార్మర్ లకు స్తంబాలకు తీగ చెట్లు అల్లుకొని గాలి వచ్చినపుడు షాట్ వస్తున్నాదని, బిజెపి వరంగల్ జిల్లా కార్యదర్శి గోక వెంకటేష్ అన్నాడు. ట్రాన్స్ఫార్మర్ లు ఉన్న చోట చెట్టు పెరిగినందున రేపేర్లకు ఇబ్బంది కలుగుతుందనీ ప్రతి రెండవ శనివారం కరెంటు బంద్ చేస్తూ వర్క్ చేసే అధికారులు పట్టించుకోకపోవడం ప్రభుత్వానికి అధికారులు మధ్య సమస్యలోపం వారి పై పట్టు లేక చేత కాని కాంగ్రెస్ నాయకులు కండ్ల తెరవాలని కరెంట్ ప్రమాదల వల్ల ప్రాణ నష్టం జరగక ముందే అధికారులు తేరుకోవాలని ,అంతే కాకుండా ఎక్కడ చూసిన విధి కుక్కలు, పరిశుద్ధం లేక జ్వరాలు భారీ పడుతున్న ప్రజలు, ప్రజలను గాలికి వొదిలేసిన అధికారులు , పజాప్రతినిధులన్నారు.

# మరణించిన పోలీస్ కుటుంబాలకు భద్రత చెక్‌లను అందజేసిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ పలు కారణాలతో గత సంవత్సరం మరణించిన, ఎస్. ఐ నర్సింహా రావు కుటుంబానికి 15లక్షల 92వేల, 134రూపాయలు, మరో హెడ్ కానిస్టేబుల్ శ్రీరామ్ రాజు కుటుంబానికి 15లక్షల 22వేల 983 రూపాయలు భద్రత విభాగం మంజూరు చేసిన చెక్కులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా చెక్కును మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మరణించి పోలీస్ సిబ్బంది కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం ఎ. ఓ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

## ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ అడిషనల్ వాహనదారులను హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు మంగళవారం కేయుసి జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత మూడు నెలల కాలంలో ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనీఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించాడంతో పాటు వాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహించి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించబడింది. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 311కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 275 కాగా కాజీపేట 111 వరంగల్ 75 వున్నాయి. అనంతరం



ట్రాఫిక్ అదనపు డీసీపీ మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం. జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమములోట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి, వెంకన్నతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గోన్నారు.



# మంత్రి జూపల్లికి జర్నలిస్టుల కృతజ్ఞత సభ

## విలేకరులను ఒక పార్టీకి అంటగట్టడం మీ విజ్ఞతకే దర్పణం

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాడుతాం

## టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి :**

కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ గత నెల 25 నుంచి చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 14వ రోజుకు చేరుకున్నాయి. సందర్భంగా మంగళవారం రోజు అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశంలో కొల్లాపూర్ లో దీక్షలు చేస్తున్న జర్నలిస్టుల గురించి అబద్దాలను సైతం అందంగా వివరించేందుకు ఆలస్యంగా అయినా స్పందించినందుకు దీక్ష శిబిరంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞత సభ నిర్వహించారు. టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి నాయకుడు దళిత నేత బంకల వెంకటస్వామి మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారం లేక ముందు ఒక మాట మాట్లాడిండు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకొక మాట మాట్లాడుతున్న మీరు చాలా తప్పు చేస్తున్నారని బిజెపి పార్టీ నుంచి తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ మాట్లాడుతూ ఈ సోమవారం రాష్ట్ర మంత్రివర్యులు స్థానిక ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు అచ్చంపేట తాలూకాలో పక్క నియోజకవర్గంలో నాగర్కర్నూలు ఎమ్మెల్యే అచ్చంపేట ఎమ్మెల్యే ఇంకో మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి లతో చెంచులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి అచ్చంపేటకు వెళ్లారు కొల్లాపూర్ నియోజవర్గానికి చెందిన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల డిమాండ్ ను గుర్తించి మాట్లాడారు అంటే జర్నలిస్టుల పైన ఎంత ప్రేమ ఉందనేది అర్థమవుతుందన్నారు. సొంత నియోజకవర్గంలో 13 రోజులపాటు రిలే దీక్షలు చేసిన అనంతరం ఇప్పటికైనా స్పందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గంలో 130 మంది జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా ఉన్నారని వారి యొక్క వ్యక్తిగత వివరాలను కూడా తీసుకున్నా మంత్రి అర్హులైన వారు ఎంతమంది జర్నలిస్టులు ఉన్నారో వారి అందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల హక్కుల ప్రకారం స్థలాన్ని అడుగుతున్నామని పేర్కొన్నారు. జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా ఒక పెద్ద సమావేశాన్ని ఏర్పాటు చేసి 1100 మంది జర్నలిస్టులకు హైదరాబాద్లో మీ ముఖ్యమంత్రి పాల్గొని పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ పట్టాలు బిపిఎల్ కింద ఇచ్చారా జర్నలిస్టు కోటా కింద ఇచ్చారా అనే విషయాన్ని మంత్రి జూపల్లి ఒక్కసారి గుర్తించుకుంటే మంచిదని వారు సూచించారు. సామాజిక స్పృహ ఉన్నవాళ్లు జర్నలిస్టులని సామాజిక స్పృహతో ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల పక్షాన నిలబడిన జర్నలిస్టులకు మీరు ఏ రకమైన పేర్లు పెట్టినా మాకు అభ్యంతరం లేదన్నారు. చింతించాల్సిన విషయం ఏమిటంటే మంత్రి జూపల్లి కృష్ణారావు రాజకీయాల్లోకి వచ్చిన రోజు నుంచి జర్నలిస్టుల సలహాలు తీసుకొని వాళ్లతో వార్తలు రాయించుకున్నారో వాళ్ళ సలహాలు సూచనలు పాటించారో అలాంటి వారు దీక్షలో కూర్చున్నారని మీకు గుర్తు చేస్తున్నానన్నారు 15 మందికి కాకుండా మిగిలిన 115 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. పెంట్లవెల్లి సీనియర్ రిపోర్టర్ శివ




మాట్లాడుతూ మా హక్కుల కోసం మేము పోరాడుతున్నామని కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు తెలంగాణ ఉద్యమకారులకు ఎమ్మెల్యేలకు ప్లాట్లు పొందినట్లు తెలిపారు. మీరు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి కూడా మీరు ప్రభుత్వం నుంచి ఇంటి స్థలం పొందినప్పుడు, జర్నలిస్టులు ఎందుకు ఇళ్ల స్థలాలకు అర్హులు కారో మంత్రి జూపల్లి కృష్ణారావు తెలపాలన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న విషయాలను పదిమందికి తెలియాలని జర్నలిస్టులు వార్తలు రాస్తుంటారన్నారు. పత్రిక విలేకరులు చాలామంది గత 30 సంవత్సరాలుగా అన్ని పార్టీలకు అన్ని నాయకులకు వార్తలు రాశారన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న జర్నలిస్టులు మీకు నచ్చకుంటే పోరాటం చేస్తున్న 15 మంది జర్నలిస్టులకు మీరు ఇళ్ల స్థలాలు ఇవ్వకున్నా బాధపడేది లేదు కానీ మిగిలిన 115 మందికి ఇంటి స్థలాలు ఇవ్వాలని అంతవరకు మా పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో పెద్ద కొత్తపల్లి సీనియర్ జర్నలిస్టు మల్లేష్ కూడా మాట్లాడారు. ఈ దీక్షలలో సీనియర్ జర్నలిస్టు బచ్చలకూర కురుమయ్య, సిపి నాయుడు, రమణౌజీరావు కారంకి గోవిందు, కళ్లెపు భాను ప్రకాష్, బాబు, గోపాసి కేశవులు, స్వాములు, సురేందర్ తరుణ్ ఉన్నారు.

# కొత్త ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ముందుకు ఎదగాలని

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం తిరుమలగిరి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న మండల సమాఖ్య సమావేశానికి కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు .నూతనంగా ఏర్పడిన సంఘం గ్రూపులలో కొత్త సభ్యులను చేరిపించాలని ప్రతి ఇంటి నుండి మహిళ సంఘ సభ్యురాలుగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 15 ఏళ్ల నుండి 18 సంవత్సరాలు నిండిన కిషోర్ బాలికలతో సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. 60 సం? నిండిన వారిని కూడ సభ్యులుగా తీసుకోవాలని,సంఘాలకు శిక్షణ ఇచ్చి వారు ఆర్థికంగా బలపడేలా చూడాలని తెలిపారు ఎస్ హెచ్ జి సభ్యురాలు అందరూ ఫైనాన్షియల్ ఇంక్లైజేషన్లోన్స్ తీసుకొని మళ్లీ తిరిగి సక్రమంగా కట్టే విధంగా చూడాలని అలాగే తీసుకున్న లోన్లతో వినూత్నంగా ఆలోచించి మంచి లాభదాయక ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు సంఘాలలోని నాయకురాలు తప్పకుండా బాధ్యతలు కలిగి ఉండాలని ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి నిరుపేద మహిళను కోటీశ్వరాలిగా తీర్చిదిద్దుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ,డి ఆర్ డి ఓ అప్పారావు, ఆర్డిఓ వేణు మాధవరావు ,ఎమ్మార్వో హరి ప్రసాద్ ,ఎంపీడీవో లాజర్, ఏపియమ్ మధు, సిసి విజయలక్ష్మి, పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సభకి ముమ్మర ఏర్పాట్లు...

## సభాస్థలిని పరిశీలించిన..

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తిరుమలగిరి పట్టణ మండల కేంద్రంలో జూలై 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి పట్టణంలో ముఖ్యమంత్రి గారి సభా ఏర్పాట్లను తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్, జిల్లా ఎస్పి నరసింహా తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్



నంద లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సభా జరిగే ప్రాంగణం పరిశీలిస్తూ హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు అప్రోచ్ రోడ్డును వేయాలని, డబుల్ బారికేడ్లు నిర్మించాలని తెలిపారు.వి ఐ పి, అధికారుల పార్కింగ్ లను పరిశీలించారు. హెలిప్యాడ్ ను, అప్రోచ్ రోడ్లు వెడల్పుగా చేయాలని తెలిపారు. ప్రజలు ఎక్కువ గా వస్తారు కాబట్టి ట్రాఫిక్ సమస్య లేకుండా పలు చోట్ల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు.పార్కింగ్ స్థలాల కి వెళ్లే రోడ్లలో గుంటలు పూడ్చి, చదును చేయాలని, దారి పొడువునా ఏమైనా చెట్ల కొమ్మలు అడ్డు వస్తే తొలగించాలని, పార్కింగ్ లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి పార్కింగ్ లో రెండు దారులు లోపలకు, బయటకు వెళ్ళ ల తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్, పార్కింగ్, వి ఐ పి లకు ప్రోటోకాల్, సభ వేదిక వద్ద అర్డి ఓ ఇన్చార్జిలను నియమించాలని విధులు కేటాయించామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బారి కెట్స్ ఆర్ %డ% బి అధికారులు పకడ్బందీగా వేయాలన్నారు. ప్రజలకోసం చల్లని త్రాగునీరు, మజ్జిగ ఏర్పాట్లు చేయాలని ప్రతి సెక్టార్ కి ఒక అధికారిని ఇంచార్జి గా ఉంచాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో సభకు వచ్చిన ప్రజలకి త్రాగునీరు, మజ్జిగ అందజేయాలని తెలిపారు. అధికారులు ఐడి కార్డులు ఎం ఆర్ ఓ చూడాలన్నారు. . సమాచార శాఖ ద్వారా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో రైతు కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, ఆర్డీఓ వేణుమాధవ్, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డిఆర్డీఓ వివి అప్పారావు, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డిపిఓ యాదగిరి, డి ఎం డబ్ల్యు ఓ జగధీష్ రెడ్డి, డిటిడిఓ శంకర్, ఫైర్ ఆఫిసర్ క్రిష్ణా రేడ్డి, ఆర్టీసీ, తహసీల్దార్ హరిప్రాసాద్, మున్సిపల్ కమిషనర్ మున్వర్, అధికారులు, పోలిసు సిబ్బంది, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా యువజన నాయకులు కందుకూరి అంబేద్కర్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, తుంగతుర్తి నియోజకవర్గ మీడియా, ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, పిఏసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, మూల అశోక్ రెడ్డి, పి ఎన్ ఆర్ నరేష్, బోండ్ల వంశీ, వీరు నాయక్, రాపాక సోమేశ్, ఆఫీస్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైఎస్సార్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు జి.సుదర్శన్ రెడ్డి

**వనపర్తి, అక్షిత ప్రతినిధి**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జి.సుదర్శన్ రెడ్డి మంగళవారం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "పేదల పక్షపాతి అయిన వైఎస్సార్ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేత. ఆయన అందించిన సేవలు, చేపట్టిన సంక్షేమ పథకాలు ఎప్పటికీ మరచిపోలేం. వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయనకు నా నమస్సులు." అని తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

### సంపాదకీయం...

# ఎన్నికల కమిషన్ 'తీక్షణ' యూటర్న్

బీహార్‌లో ఓటర్ల జాబితా పునఃపరిశీలన పేరిట చేపట్టిన తతంగం తేనె తుట్టెను కదిపినట్టే కనిపిస్తున్నది. కమిషన్ ప్రత్యేకమైన తీక్షణ పునఃపరిశీలన కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) చేపట్టడం అనుమానాలకు దారితీయడమే కాకుండా, దానివెనుక గల ఉద్దేశాలపై ఆందోళన కలిగిస్తున్నది. దేశంలో ఓటర్ల జాబితాను సమూలంగా సవరించడం ఇదే కొత్త కాకపోవచ్చు. 1952 నుంచి 2024 మధ్యకాలంలో అనేక రాష్ట్రాల్లో 13 సార్లు జరిగాయి. బీహార్‌లో చివరిసారిగా 2003లో ఈ ప్రక్రియ జరిగింది. అసెంబ్లీ ఎన్నికలు మరికొద్ది నెలల్లో జరుగనున్న తరుణంలో ఇప్పుడు తీక్షణమైన జాబితా సవరణ చేపట్టడం దేనికి అనేది ప్రధానమైన ప్రశ్న. తీక్షణమైన అనే పదంగానీ, ఆ మాటకు వస్తే జాబితా సవరణ అనే అంశం కానీ 1950 రాజ్యాంగంలో లేవు. 1960లో ప్రవేశపెట్టిన నిబంధనల్లో సవరణ అనేది చేరిస్తే, 1987లో తీక్షణమైన అనేది వచ్చిచేరింది. ఎన్నికల్లోగా ప్రజల నుంచి బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్‌వో) కమిషన్ సూచించిన 'తీక్షణమైన' రీతిలో సమాచారం సేకరించగలరా? ఓటర్లు కమిషన్




సూచించిన గొంతెమ్మ కోరికల్లాంటి పౌర గుర్తింపు పత్రాలను సమర్పించగలరా? అనేవి అనుబంధ ప్రశ్నలుగా చెప్పుకోవచ్చు. అమాయక ప్రజలను అనవసరమైన ఇబ్బందులకు గురిచేయడం తప్పిస్తే పరిమిత సమయంలో ఇదంతా సాధ్యమా అనే సందేహాలు పలు వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి.సత్వర పట్టణీకరణ, తరచుగా వలసలు పోవ డం, చనిపోయిన ఓటర్ల పేర్ల తొలగింపుతో పా టుగా కొత్తగా ఓటుహక్కు పొందిన యువజనుల పేర్లు ఎక్కించడం లక్ష్యంగా తీక్షణమైన సవరణ చేపట్టినట్టు కమిషన్ చెప్పుకొన్నది. అయితే ఇవి సాధారణ సవరణలో భాగంగా జరిగేవే. ఇందుకు తీక్షణమైన చొరవ అవసరం లేదు. అయితే కమిషన్ అదనంగా చేర్చిన కార ణం ఒకటుంది. విదేశీ చట్టవిరుద్ధ వలసదారుల పేర్లు జాబితాలో ఉండిపోయాయని, వాటిని తొలగించాల్సి ఉందని తొలుత విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. అయితే బీహార్‌లోగానీ, ఆ మాటకు వస్తే యావత్తు దేశంలో అలాంటి పేర్ల గురించిన సమాచారం కానీ, తొలగించాల్సిన అగత్యం కానీ ఎక్కడా ప్రస్ఫుటంగా వెల్లడి కాలేదన్నది గమనార్హం.

పైగా సులభ సాధ్యం కాని పత్రాలు, అతితక్కువ సమయంలో సమర్పించాలనే షరతు అమాయక బీహార్ ఓటర్లను అగ్నిపరీక్షకు గురిచేస్తుందనేది వాస్తవం. సకాలంలో రుజువులు సమర్పించకపోతే ఓటు హక్కు కోల్పోతారనేది కమిషన్ నిబంధనల సారాంశం. అందుకే ఇది సవరణ కాదు, ఓటర్లను జాబితా నుంచి తొలగించే ఎత్తుగడే అన్న విమర్శలు వచ్చాయి. బీహార్‌లోని ప్రతి ఓటరు తన తల్లీ, తండ్రీ జనన తేదీలు, పుట్టిన ప్రదేశాలను తెలిపే రుజువులు సమర్పించాలనడం ప్రత్యేకించి వివాదాస్పదమైంది. ఇది ఓటర్ జాబితా సవరణ కాదు, పౌరసత్వ పరీక్ష అవుతుంది అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగానే కమిషన్ చొరవపై పలు కేసులు దాఖలయ్యాయి. దీంతో ఇరుకున పడిన కమిషన్ మరో ప్రకటన విడుదల చేసింది. పత్రాలు లేకపోయినా ఫరవా లేదని, బీఎల్‌వోలకు ఆ సంగతి చెప్తే సరిపోతుందని మినహాయింపు ఇచ్చింది. ఈ నెల 10వ తేదీన సుప్రీంకోర్టు కేసుల విచారణ చేపట్టనున్న నేపథ్యంలో కమిషన్ ఈ యూటర్న్ తీసుకున్నది. ఈ విధంగా కమిషన్ యూటర్న్ తీసుకున్నప్పటికీ వివాదాస్పదమైన పౌరసత్వ రిజిస్ట్రీ తరహాలో చొరవ ఎందుకు చేపట్టాల్సిన వచ్చిందనే ప్రశ్న ఇంకా మిగిలే ఉన్నది.

## బూత్ లెవెల్ అసిస్టెంట్స్ నియమించండి

### అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్




**కొడంగల్,అక్షిత ప్రతినిధి:**

అన్ని పార్టీలకు సంబంధించి అసిస్టెంట్ వివరాలను అందించాలని అడిషనల్ కలెక్టర్ లింగ్యనాయక్ ఆయాపార్టీల నాయకులకు సూచించారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఆయా పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీల నాయకులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని పార్టీల వారీగా బూతుల అసిస్టెంట్ వివరాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు తాసిల్దార్ బి విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఇంధనుర్ బషీర్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రైమరీ స్కూల్(గర్ల్స్ ) నందు స్థానిక నివాసి, పారిశ్రామిక వేత్త హరికిషన్ సాగర్ జన్మదిన వేడుకలు ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పాఠశాల యందలి 120 మంది విద్యార్థులకు బ్యాగ్లు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతిథులు గా ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి హిరియా నాయక్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కాబినెట్ మెంబెర్ లయన్ కె.వి రమేష్ రాజు, లయన్ తాళ్ల మహేష్ గౌడ్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సిహెచ్ నర్సింహా, స్కూల్ టీచర్లు ఎం సురేష్ పాల్గొన్నారు. అదేవిధంగా మర్క సురేష్ దంపతులు, మహేష్ సాగర్, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నం మండలంలోని 14 గ్రామాలకు బస్సులను సక్రమంగా నడిపించాలి



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల పరిధిలో 14 గ్రామాలకు సంబంధించి బస్సు సౌకర్యం సరిగ్గా లేనందున కరోనా కాలం కంటే ముందు ఏ విధంగా అయితే బస్సులు గ్రామాలకు పంపారో తిరిగి అదే విధంగా పంపాలని మంగళవారం రోజు ఇబ్రహీంపట్నం బస్ డిపో మేనేజర్ ను కోరడం జరిగింది.దానికి డిపో మేనేజర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు పథకం పెట్టడం ద్వారా ఆర్టీసీ చాలా నష్టాల్లోకెళ్ళింది. పెండింగ్ బిల్లులు రావడంలేదని అందువలన బస్సులు యధావిధిగా నడపలేక పోతున్నాము అని తెలియజేసారు. అలాగే ప్రస్తుతం ఉన్న బస్సులు కూడా మహిళలను చూసి నిర్లక్ష్యం వహిస్తూ స్టాపుల దగ్గర బస్సులు కూడా ఆపడం లేదని డిపో మేనేజర్ కి తెలియజేయడం జరిగింది. ఈ సమస్య లపై తక్షణమే చర్య తీసుకోవాలని, లేని యెడల గ్రామల ప్రజలతో, విద్యార్థులతో డిపో ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ దొండ విష్ణు,రమణ రెడ్డి,బాబు,బాల శివుడు,శ్రీనివాస్ రెడ్డి, నిట్టు శ్రీను, విఠల్ రెడ్డి, మహేందర్, శ్రీను,సాయి, రమేష్, వెంకట్ రెడ్డి,అర్జున్, చంటి,అశోక్, బాలరాజ్,విజయ్, కృష్ణ,నవీన్, బబిత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమం

**పర్వతగిరి అక్షిత ప్రతినిధి**

కలెక్టర్ శ్రీమతి డాక్టర్ సత్య శారద ప్రవేశపెట్టిన స్ఫూర్తి కార్యక్రమం మండలంలోని వివిధ పాఠశాలల్లో స్ఫూర్తిదాయకంగా ప్రారంభమైంది. పి.ఎం. శ్రీ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల/ పాఠశాలలో ప్రిన్సిపల్ పి.అపర్ణ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పంచాయతీ ఆఫీసర్ శ్రీ టి.శేషు అంజన స్వామి,మరియు పర్వతగిరి పంచాయతీ సెక్రటరీ శ్రీ సల్లూరి రఘు హాజరయ్యారు. మండల పంచాయతీ ఆఫీసర్ ఆంజనేయ స్వామి మాట్లాడుతూ.. విద్యార్థినులు చిన్నప్పటి నుంచే అర్థిక అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని,అవసరాలకు – కోరికలకు మధ్య తేడా తెలుసుకొని, అనవసరమైన ఖర్చులు నివారించుకోవాలని అన్నారు. బెస్ట్ ఫైనాన్షియల్ మేనేజర్ అమ్మ అని, పొదుపు చేస్తే సంపాదనతో సమానమని తెలియజేశారు.పంచాయతీ సెక్రెటరీ సల్లూరి రఘు




మాట్లాడుతూ ప్రతి ఆడపిల్లకి బ్యాంక్ అకౌంట్ ఉండాలని, తన అవసరాలకు సరిపడా డబ్బును తానే సంపాదించుకోవాలని,ఆ సంపాదించిన డబ్బును సరైన వాటికి ఖర్చు చేసి మిగతా వాటిని పొదుపు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

**కొంకపాకలో..**

స్థానిక ఉన్నత పాఠశాల కొంకపాక యందు ప్రధానోపాధ్యాయులు భిక్షపతి అధ్యక్షతన జరిగిన స్ఫూర్తి కార్యక్రమం మరియు తల్లిదండ్రుల – ఉపాధ్యాయ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యార్థుల్లో విద్యా సంబంధ విషయాలతో పాటు నైతిక విలువల ఆవశ్యకత ఎంతో ఉందని పిల్లల్లో ఈ విలువలు పెంపొందించడం వల్ల మంచి సమాజ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్ సిస్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్ శ్రీనివాస్ పాఠశాల హెడ్మాస్టర్ బిక్షపతి ఉపాధ్యాయులు కృష్ణమూర్తి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ స్మశాన వాటికలను అన్ని క్రిస్టియన్ సంఘాలవారు వాడుకోవాలి

**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

హుజూర్ నగర్ పురపాలక సంఘ కార్యాలయం పరిధిలోగల



అన్ని క్రిస్టియన్ సంఘాల చర్చిలకు సంబంధించిన పాస్టర్లతో మంగళవారం స్థానిక టౌన్ హాల్ నందు పురపాలక సంఘ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ వినోద్ కుమార్,శానిటరీ ఇన్స్ పెక్టర్ అశోక్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.క్రిస్టియన్ స్మశాన వాటికలు అన్ని క్రిస్టియన్ సంఘములకు సంబంధించినవని క్రిస్టియన్లు స్మశాన వాటికను వాడుకోవాల్సినదిగా తెలియజేస్తూ సమావేశం నిర్వహించి పాస్టర్ల అందరి దగ్గర నుండి సలహాలు సూచనలు తీసుకోవటం జరిగినది. ఇట్టి సమావేశములో అన్ని క్రిస్టియన్ సంఘముల చర్చి పాస్టర్లు పాల్గొన్నారు.

## బసవ తారకనగర్ గుడిసె వాసుల కీ అండగా సి.పి.ఐ.ఎం పార్టీ ...

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..శేరిలింగంపల్లి మండలం బసవతారక నగర్ గుడిసె వాసుల ప్రాంతాన్ని మంగళ వారం రోజు సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సందర్శించారు. కూల్చి వేతలు జరిగిన ప్రాంతంలో పర్యటనచేశారు.గుడిసె వాసులతో కలిసి మాట్లాడారు. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఈ భూమి మాది అని కోర్టులో గెలిచామంటూ పేదల గుడిసెల్ని కూల్చియడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడే నివాసం ఉంటున్న పేదలని అర్థాంతరంగా ఖాళీ చేయించడం అన్యాయం అని అన్నారు. కొంతమంది బ్రోకర్లు డబ్బు ఆశ చూపి పేదల భూములు లాక్కోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. పేదలకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని ఎవరు కూడా భయపడాల్సిన పని లేదని అన్నారు. గుడిసెలు కూల్చిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ తోటి, రెవెన్యూ మంత్రి తోటి, ముఖ్యమంత్రి తోటి ఈ విషయంపై మాట్లాడుతానని అన్నారు .పేదలు ఇక్కడ నివాసం ఖాళీ చేయకుండా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా భయపడకుండా గుడిసె ప్రాంతంలోనే నివాసం ఏర్పరుచుకోవాలని పిలుపునిచ్చారు ..ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి.యాదయ్య, శేర్లింగంపల్లి జోన్ కార్యదర్శి సి.శోభన్ నాయకులు డి. జగదీష్, కె.కృష్ణ , కె.శ్రీనివాస్ ,వరుణ్, అతిక్ అహ్మద్, కృప,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# లార్డ్స్‌లో శుభమన్ గిల్ చరిత్ర సృష్టిస్తారా ?





**అక్షిత ప్రతినిధి :**

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే మూడో టెస్ట్ మ్యాచ్ జూలై 10న మొదలవుతుంది. ఈ మ్యాచ్ క్రికెట్ మక్కాగా పిలుచుకునే లార్డ్స్ మైదానంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ గెలిచిన జట్టు సిరీస్‌లో పైచేయి సాధిస్తుంది కాబట్టి, రెండు జట్లకు ఈ మ్యాచ్ చాలా ముఖ్యం. మొదటి టెస్ట్‌లో ఇంగ్లాండ్ 5 వికెట్లతో గెలిచింది. కానీ రెండో టెస్ట్‌లో టీమిండియా ఇంగ్లాండ్‌ను 336 పరుగుల భారీ తేడాతో ఓడించి కొత్త రికార్డు సృష్టించింది. ఇప్పుడు రెండు జట్లు మూడో మ్యాచ్ కోసం రెడీ అవుతున్నాయి. లార్డ్స్‌లో మ్యాచ్ జరుగుతుంది కాబట్టి తామే గెలుస్తామని ఇంగ్లాండ్ టీమ్ నమ్మకంతో ఉంది. ఎందుకంటే, ఈ మైదానంలో టీమిండియా ఇప్పటివరకు కేవలం మూడు సార్లు మాత్రమే గెలిచింది. 1932 నుంచి లార్డ్స్‌లో టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతున్నా ఇప్పటివరకు మూడు విజయాలే వచ్చాయి. లార్డ్స్ మైదానంలో టీమిండియా ఇప్పటివరకు 19 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 3 మ్యాచ్‌లలో గెలిచింది, 4 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. మిగిలిన 12 మ్యాచ్‌లలో భారత జట్టు ఓడిపోయింది. ఈ గణాంకాలను చూస్తే లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ గెలవడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు అనిపిస్తుంది. అయితే లార్డ్స్ మైదానంలో ఆడిన చివరి మూడు టెస్ట్ మ్యాచ్‌లలో టీమిండియా 2 మ్యాచ్‌లలో గెలిచింది. కాబట్టి ఈసారి కూడా భారత జట్టు నుంచి మంచి ప్రదర్శనను ఆశించవచ్చు. ముఖ్యంగా 2021లో లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ జట్టును 151 పరుగుల తేడాతో ఓడించి టీమిండియా చరిత్ర సృష్టించింది. 2021లో జరిగిన ఆ మ్యాచ్‌లో టీమిండియా తరపున కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ అద్భుతంగా ఆడారు. రాహుల్ 134 పరుగులు చేయగా, మహ్మద్ సిరాజ్ 8 వికెట్లు తీసి ఆ గొప్ప విజయాన్ని అందించారు. ఇప్పుడు రాహుల్, సిరాజ్ ఇద్దరూ మంచి ఫామ్‌లో ఉన్నారు. ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో రాహుల్ సెంచరీ చేసి మెరిస్తే, మహ్మద్ సిరాజ్ ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 7 వికెట్లు పడగొట్టాడు. కాబట్టి వీరిద్దరి నుంచి లార్డ్స్ మైదానంలో మంచి ఆటను ఆశించవచ్చు. దీని ద్వారా మరోసారి క్రికెట్ కాశీలో మన టీమిండియా విజయ పతాకాన్ని ఎగురవేస్తుందని ఆశిస్తున్నారు.

1986: కపిల్ దేవ్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లాండ్ జట్టును 5 వికెట్ల తేడాతో ఓడించి లార్డ్స్ మైదానంలో మొదటి విజయాన్ని నమోదు చేసింది. లి 2014: మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్సీలో భారత జట్టు ఇంగ్లాండ్‌ను 95 పరుగుల తేడాతో ఓడించింది. లి 2021: విరాట్ కోహ్లీ నాయకత్వంలోని టీమిండియా అద్భుతమైన ఆటతీరుతో ఇంగ్లాండ్ జట్టును 151 పరుగుల తేడాతో ఘోరంగా ఓడించింది. ఇప్పుడు శుభమన్ గిల్ నాయకత్వంలో యువ భారత జట్టు లార్డ్స్ మైదానంలో ఆడేందుకు సిద్ధంగా ఉంది. దీని ద్వారా క్రికెట్ మక్కాలో భారత జట్టుకు నాలుగో విజయాన్ని అందిస్తారా అనేది వేచి చూడాలి.

## పెళ్లి పేరుతో నమ్మించి లైంగిక వేధింపులు

**అక్షిత ప్రతినిధి :**

క్రికెటర్ యష్ దయాల్‌పై కేసు నమోదు చేశారు. ఘజియాబాద్‌కు చెందిన ఒక మహిళ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు యశ్ దయాల్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యశ్ దయాల్ గత కొంతకాలం నుంచి తనను శారీరక, మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాడని ఆమె ఆరోపణలు చేసింది. ఆదివారం అర్ధరాత్రి ఇందిరాపురం పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధితురాలు ముఖ్యమంత్రి ఫిర్యాదుల పరిష్కార పోర్టల్‌లో ఈ విషయాన్ని లేవనెత్తడంతో పోలీసులు ప్రాథమికంగా వివరాలు సేకరించిన తరువాత బౌలర్ యశ్ దయాల్ పై చర్యలు చేపట్టారు. మహిళ యష్ దయాల్‌తో ఐదు సంవత్సరాలుగా సంబంధం కలిగి ఉంది. క్రికెటర్ పెళ్లి చేసుకుంటానని తనను నమ్మించి మోసం చేశాడని ఆరోపించారు. ప్రేమ పేరుతో మోసం చేసిన తను పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనతో శారీరక సంబంధం పెట్టుకున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. తాను యశ్ దయాల్ కుటుంబానికి తెలుసునని, క్రికెటర్ ను కూడా తన కుటుంబసభ్యులకు పరిచయం చేశానని చెప్పింది. యశ్ దయాల్ కుటుంబం సైతం తనను "కోడలిగా" అంగీకరించారని, దాంతో తన నమ్మకం రెట్టింపు అయిందని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. కానీ శారీరక అవసరాలు తీర్చుకున్నాక, పెళ్లి చేసుకోకుండా మోసం చేశాడని ఘజియాబాద్ కు చెందిన యువతి ఆరోపించింది..కొన్ని రోజుల కిందట బాధితురాలు ఫిర్యాదు చేయగా.. ఆమె నుంచి వివరాలు సేకరించిన పోలీసులు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 69 కింద యశ్ దయాల్ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కుటుంబం తనను అంగీకరించడంతో పెళ్లి పేరుతో తనతో లైంగిక సంబంధం పెట్టుకుని.. ఇప్పుడు ముఖం చాటేస్తున్నాడని యశ్ దయాల్‌పై మహిళ సంచలన ఆరోపణలు చేసింది. బాధితురాలి ప్రకానం.. యశ్ దయాల్ పలువురు మహిళలతో సంబంధం కలిగి ఉన్నాడు. తనతో పాటు పలువురు యువతులను పెళ్లి పేరుతో యశ్ దయాల్ మోసం చేశాడు. సహాయం కోసం మహిళా హెల్ప్‌లైన్ 181కి ఫోన్ చేశానని ఆమె పేర్కొంది. పోలీస్ స్టేషన్ ఈ విషయం ముందుకు సాగలేదు. దాంతో తనకు న్యాయం చేయాలని ఆమె ముఖ్యమంత్రి కార్యాలయాన్ని సంప్రదించింది.

# లక్ష కోట్లతో ఫీజు రీయింబర్స్‌మెంట్ బ్యాంకు!

### ప్రతి సంవత్సరం వచ్చే వడ్డీతో ఫీజు రీయింబర్స్ చేయండి

### కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలేజీ యాజమాన్యాల ప్రతిపాదన

### డిప్యూటీ సీఎం విక్రమార్కతో 'ఫతి' ప్రతినిధుల భేటీ

### పరిశీలిస్తామన్న ప్రభుత్వం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయడంలో సర్కారు విఫలం కావడం, బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చాయి. రూ.లక్ష కోట్ల డిపాజిట్లతో ప్రత్యేకంగా బ్యాంక్‌ను ఏర్పాటుచేయాలని ప్రభుత్వానికి సూచించాయి. ఈ డిపాజిట్లపై వచ్చే వడ్డీతో ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయవచ్చని పేర్కొన్నాయి. ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హైయ్యర్ ఇన్‌స్టిట్యూషన్స్(ఫతి) ప్రతినిధులు సోమవారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రత్యామ్నాయ ప్రణాళికపై ఫతి చైర్మన్ రమేశ్‌బాబు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇది స్వయం సమృద్ధి ఫీజు ఫండింగ్ స్కీమ్ అని, దీని ద్వారా సర్కారుపై పెద్దగా భారం పడబోదని, రూ.లక్ష కోట్లలో ప్రభుత్వ వాటా పరిమితమని, సీఎస్సార్, కార్పస్‌ఫండ్ వంటి ఇతర మార్గాల ద్వారానే ఎక్కువ నిధులు సేకరించవచ్చని చెప్పారు. లక్ష కోట్ల డిపాజిట్లపై వచ్చే ఏడుశాతం వడ్డీతో ఫీజు రీయింబర్స్ చేయవచ్చని సూచించారు.

### సీఎం చైర్మన్‌గా ట్రస్టు.. ప్రత్యేకబ్యాంక్

ఫతి తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వం రిజిస్టర్డ్ ట్రస్టును ఏర్పాటు చేయాలి. సీఎం చైర్మన్‌గా, ఆర్థికశాఖ మంత్రి ప్రధాన కార్యదర్శిగా, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి కోశాధికారిగా, ఇద్దరు మంత్రులు/ఎమ్మెల్యేలు /ఎమ్మెల్సీలు, ప్రతిపక్షపార్టీల నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు/ ఎమ్మెల్సీలు, విద్యాశాఖ, బీసీ, ఎస్టీ, ఎస్టీ సంక్షేమశాఖల కార్యదర్శులు, ఇద్దరు వర్సిటీల వీసీలు, ఇద్దరికి మించకుండా ప్రతిష్ఠత వ్యక్తులు, వందకోట్లకు పైగా విరాళమిచ్చిన దాతలు సభ్యులుగా ఉంటారు. ఈ ట్రస్టు ఆర్బీఐ అనుమతితో ప్రత్యేకంగా బ్యాంక్‌ను ఏర్పాటుచేయాలి. ఈ బ్యాంక్ విద్యార్థులు, విద్యారంగం కోసమే పనిచేస్తుంది. హైదరాబాద్‌లో ప్రధాన బ్రాంచి, జిల్లా కేంద్రాల్లో సబ్‌బ్రాంచీలను ఏర్పాటు చేయాలి. ఈ బ్యాంక్ ద్వారా విద్యారుణాలు, క్రెడిట్‌కార్డులు జారీచేయాలి. బ్యాంక్ నిర్వహణకు ఎస్‌బీఐ సహకారం తీసుకోవాలి. జాతీయ బ్యాంక్‌ల్లో పనిచేసి రిటైర్డ్ అయిన వారిని సిబ్బందిగా నియమించాలి.

### నిధుల సమీకరణ ఇలా..

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులు, సీఎస్సార్ ఫండ్స్, కార్పస్‌ఫండ్, దాతల విరాళాలు, పూర్వ విద్యార్థుల విరాళాలు, కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల సీఎస్సార్ ఫండ్‌ను డిపాజిట్ల రూపంలో సేకరించాలి. ఉదాహరణకు రాష్ట్రంలో 6 వేల హాస్టళ్లున్నాయి. 500 మంది విద్యార్థులున్న ఒక్కో హాస్టల్ నుంచి రూ.10 లక్షలు, అంతకు మించితే రూ.15 లక్షలు ట్రస్టు బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలి. ఇతర రాష్ట్రాల వర్సిటీ ఆఫ్ క్యాంపస్‌లు, స్టడీ సెంటర్ల నుంచి రూ.15 లక్షలు కార్పస్ ఫండ్‌గా జమచేయాలి. రాష్ట్రంలో అన్ని రకాల స్కూళు కలుపుకంటే 46,702 విద్యాసంస్థలున్నాయి. మరో 2,575 ఉన్నత విద్యాసంస్థలున్నాయి. వీటి నుంచి ఒక ఏడాదికి రూ. 5,557 కోట్లను కార్ఫస్‌ఫండ్ కింద సమీకరించవచ్చు. సెస్సుల ద్వారా మరింత సేకరించాలి. మొత్తం అన్ని మార్గాల ద్వారా రూ.లక్షకోట్లు సమీకరించి బ్యాంక్‌లో డిపాజిట్ చేయించాలి. డిపాజిట్‌పై ఏడాదికి రూ.3వేల కోట్ల వరకు వడ్డీ వస్తుంది. ఈ నిధులతో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించవచ్చు అని ఫతి సూచించింది. బ్యాంక్‌ను ప్రారంభించిన ఏడాదిలోపు స్వయ సమృద్ధి సాధించవచ్చని, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ప్రభుత్వమిచ్చే బడ్జెట్‌ను తగ్గించవచ్చని, క్రమంగా ఆర్థిక భారం లేని పథకంగా కొనసాగించవచ్చని పేర్కొన్నది. ఈ ప్రణాళిక అమలుపై ఉన్నతస్థాయి కమిటీ వేసి అధ్యయనం చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు ఫతి వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో కార్యక్రమంలో సీఎస్ రామకృష్ణారావు, ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ఎస్సీ సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీధర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఫతి ప్రతినిధులు కేవీ రవికుమార్, రాందాస్, రవీందర్‌రెడ్డి,(గీతాంజలి) ప్రదీప్‌రెడ్డి, కొడాలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## మొబైల్ చార్జీలకు రెక్కలు?

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

మొబైల్ ఫోన్ వినియోగదారులకు మరోసారి చార్జీల మోత మోగనున్నది. ఎకనామిక్ టైమ్స్ (ఈటీ) టెలికం నివేదిక ప్రకారం.. దేశీయ టెలికం కంపెనీలైన భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియాలు ఈ ఏడాది ఆఖరుకల్లా ప్లాన్ల ధరల్ని 10 నుంచి 12 శాతం పెంచాలని యోచిస్తున్నట్టు తెలుస్తున్నది. ఇదే జరిగితే కస్టమర్లపై చార్జీల భారం ఆయా ప్లాన్లు, వాటి కాలపరిమితి, రోజువారీ డాటానుబట్టి గరిష్ఠంగా రూ.500 వరకు పడటం ఖాయం.

**నాడు 23% వరకు..**

ఏడాది క్రితం జూలైలోనే భారతీయ టెలికం సంస్థలు తమ మొబైల్ ఫోన్ ప్లాన్ల ధరల్ని 11 నుంచి 23 శాతం వరకు పెంచాయి. దీంతో ప్లాన్ వ్యవధి, దాని డాటా, ఇతరత్రా ఆఫర్లనుబట్టి గరిష్ఠంగా రూ.900 వరకు ధరలు పెరగడం గమనార్హం. నిజానికి పాపులర్ ప్లాన్ల ధరలు ఇప్పటికే రూ.200కుపైగా పెరగడంతో మొబైల్ ఫోన్ యూజర్లు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. ఈ క్రమంలో మళ్లీ భారీ ఎత్తునే చార్జీల పెంపునకు వీలుందన్న వార్తలు.. కస్టమర్లకు గుబులు పుట్టిస్తున్నాయి. సహజంగా మార్కెట్‌లో 3 నెలల ప్లాన్లు ఎక్కువగా అమ్ముడుపోతాయి. దీంతో డిసెంబర్‌కల్లా వాటి ధరలు ఇంకో రూ.70-85 మేర పెరిగే వీలున్నది.

**పెరిగిన యాక్టివ్ సబ్‌స్క్రైబర్లు**


ఈ ఏడాది మే నెలలో టెలికం సంస్థల యాక్టివ్ సబ్‌స్క్రైబర్లు భారీగా పెరిగారు. ఈ నేపథ్యంలోనే రిచార్జ్ ధరల్ని టెల్కోలు పెంచాలని భావిస్తున్నట్టు మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే ధరలు పెంచితే మరో టెలికం నెట్‌వర్క్‌లోకి తమ వినియోగదారులు వెళ్లకుండా టెలికం సంస్థలు ఓ నిర్దిష్ట విధానంపైనా దృష్టి పెడుతున్నాయి. ఈ క్రమంలోనే ఆయా ప్లాన్లపై ఆకర్షణీయ ఆఫర్లు వచ్చే వీలుందని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిజానికి కస్టమర్లు ఒక సంస్థ నుంచి మరో సంస్థకు వెళ్లిపోతుంటే కంపెనీలు చార్జీల పెంపునకు వెనుకాడుతాయి. అలాకాకుండా ఒకే సంస్థలో కొనసాగుతున్నెట్టైతే ధరల మోతకు సాహసిస్తాయి. ఇప్పుడిదే వాతావరణం పరిశ్రమలో కనిపిస్తున్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ప్రస్తుతం దేశంలో 100 కోట్లకుపైగానే టెలికం వినియోగదారులున్నట్టు గణాంకాలు చెప్తున్నాయి.

# నేటి నుండి గురుపౌర్ణమి ఉత్సవాలు ప్రారంభం

## భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించగలరు

## ముడుపు శ్రీ రమ్య వేణుగోపాలరావు

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలోని సద్గురు సాయినాథ ఏకశిలా విగ్రహ మందిరం నందు గురు పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం నుండి గురు పౌర్ణమి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. బుధవారం ఉదయం 6 గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకాలు, కనకాభిషేకము తో పాటుగా అర్చనలు నిర్వహించబడును. మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. తిరిగి మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 వరకు అర్చన కార్యక్రమాలు నిర్వహించబడును. 10వ తేదీ గురువారం పౌర్ణమి రోజున ఉదయం 6 గంటల నుండి స్వామివారికి అభిషేకాధి కార్యక్రమాలు నిర్వహిస్తూ, సత్యనారాయణ స్వామి వ్రతము, దత్తాత్రేయ హోమము నిర్వహించబడును. అనంతరం స్వామివారికి సుగంధ ద్రవ్యాలు, పంచామృతాలు 108 కలిశాల అభిషేకాలు నిర్వహించి, అనంతరము భక్తులందరికీ అన్నదాన కార్యక్రమము సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించబడును. అనంతరం అర్చనలు నిర్వహించి సాయంత్రం 6 గంటలకు హారతి భజనలు 10 గంటలకు శేష హారతి కార్యక్రమం ఉండును. 11వ తేదీ ఉదయం గురుపౌర్ణ ఉత్సవాల ముగింపు సందర్భంగా స్వామివారికి కల్పాభిషేకాలు అర్చనలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడును. భక్తజనులందరూ కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరుతున్నాము అని ముడుపు శ్రీ రమ్య వేణుగోపాలరావు అన్నారు.

# జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## – ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని జూలై 9 న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో మధ్యాహ్న భోజన కార్మికులతో కరపత్రాలు పంచుతూ ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారాంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని ఆరోపించారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాల లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్ ల అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైనా వాటిని ఇప్పుడు అమలు చేస్తూ పూర్తిగా కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని వాటిని నాంపల్లి మండలం లో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిలిందని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సామాజిక భద్రతా పథకాలుకు నిధులు తగ్గిస్తున్నది కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ చేసిన కార్మిక సంఘాలు రద్దు చేసేందుకు బలితెగించిందని విమర్శించారు. కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎదుల్ల ప్రమీల, సుజాత, అరుణ, పార్వతమ్మ, వెంకటయ్య సైదుల్నులు పాల్గొన్నారు.

# జులై 9 సమ్మెకు జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘీభావం

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి**

:దేశవ్యాప్తంగా జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తోంది. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం ప్రకటిస్తున్నాం. అందులో భాగస్వాములమవుతున్నాం. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా. , నియోజకవర్గం కమిటీలు జూలై 9న అన్ని జిల్లా కేంద్రాలలో కేంద్ర కార్మిక సంఘాలతో పాటు జరిగే ఆందోళనలో పాల్గొనాలని కోరుతున్నాం. కేంద్ర కార్మిక సంఘాల నిర్వహించే ధర్నాలు ప్రదర్శనలు ఇతర ఆందోళన కార్యక్రమాల్లో భాగస్వాములం కావడం ద్వారా కార్మిక ఐక్యతను ప్రదర్శించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను నిలబెట్టుకోగలమని చాటి చెబుదాం అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు అన్నారు.

# వీర రెడ్డి పల్లి లో మహోత్సవం



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాయపోల్ మండల పరిధిలోని వీరరెడ్డి పల్లి గ్రామం లోని ప్రాథమిక పాఠశాల వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పాపని అంజనేయులు ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉండాల్సిన అటవీ శాతం తక్కువగా ఉందని అటవీ సంపాదన పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. పెట్టిన ప్రతి ఒక్కరికి కాపాడాలని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సందీప్, రమేష్ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యాచారం మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన లు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి**

:యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి, తక్కలపల్లి,నందివరపర్తి,సింగారం, అయ్యవారిగూడ, యాచారం గ్రామాలలో ఒక కోటి 89 లక్షలతో సిసి రోడ్లు,అండర్ డ్రైనేజీ,గ్రామపంచాయతీ బిల్డింగు పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాణి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మస్కు నరసింహ, గులాం అక్బర్,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ,కాంగ్రెస్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, మూడేడ్ల వెంకటరెడ్డి, ఉప్పల భాస్కర్,ఎండీ రన్ని, గడల మల్లేష్, కోరే జగదీష్, నరసింహ,విజయ్, యాదగిరి, నేత్ర శ్రీశైలం,నక్కమహేందర్, పోలమోని రామకృష్ణ, పాశం జగన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇన్చార్జి పాలనలో ఇబ్బందులు పడుతున్న ఎంపీడీవో సిబ్బంది

**మునుగోడు,అక్షిత ప్రతినిధి:**

మునుగోడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అర్హత లేని ఇన్చార్జి ఎంపీడీవో పాలనలో ఇబ్బందులు పడుతున్న మునుగోడు మండల ప్రజా పరిషత్ సిబ్బంది .ఇది ఇలా ఉండగా పర్మినెంట్ ఎంపీడీవో ను రాకుండా జిల్లా అధికారులతో ఒప్పందాలు కుదుర్చుకొని ఇన్చార్జి ఎంపీడీవో గా చలామణి అవుతూ నేను చెప్పిందే వేదం నేను చేసేదే శాసనం అంటూ మెమోలు జారీ చేస్తున్నట్టు విశ్వాసనీయ సమాచారం.

# ప్రసన్న కుమార్ అభ్యంతరకర వ్యాఖ్యలు

## నీచాతినీచంగా తనపై విమర్శలు

## సోదరి వరుస అని కూడా చూడకుండా తిట్లు

## ఎస్పీకి ఫిర్యాదు చేసిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

**నెల్లూరు, అక్షిత ప్రతినిధి:**

కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రసన్న కుమార్ రెడ్డిపై ప్రశాంతి రెడ్డి నెల్లూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. ప్రసన్నకుమార్ రెడ్డి తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఈ ఫిర్యాదులో ప్రశాంతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రసన్న కుమార్ రెడ్డి తనపై వ్యక్తిగతంగా అసభ్యకర పదజాలంతో ధూషణలు చేశారని ఫైర్ అయ్యారు. తాను ఏఎస్పీకి ప్రసన్న కుమార్ రెడ్డిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానని.. పోలీసులు చట్టపరంగా ఆయనపై చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని కోరారు. జగన్ పార్టీ నీచసంస్కృతికి తెరదీసిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మండిపడ్డారు. తనపై ప్రసన్న కుమార్ రెడ్డి దుర్మార్గమైన వ్యాఖ్యలు చేశారని ఫైర్ అయ్యారు. మహిళలందరినీ వైసీపీ నేతలు దారుణంగా కించపరుస్తున్నారని ధ్వజమెత్తారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక వైసీపీ నేతలు తప్పుడు మార్గాన్ని ఎన్నుకున్నారని విమర్శించారు. భర్త చనిపోయిన తాను, అత్తవారింట్లో అందరి అనుమతితో ఎంపీ వేమిరెడ్డిని వివాహం చేసుకున్నానని తెలిపారు. ఎన్నికల సమయం నుంచి తన మానసిక స్థయిర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రసన్న కుమార్ రెడ్డి, వైసీపీ నేతలు నీచపు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్త చేశారు. అప్పటి నుంచి కోవూరు మహిళాలోకం తన వెంట అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. చెల్లెలు వరుసయ్యే తనపై ప్రసన్న కుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకి చెల్లెళ్లని గౌరవించే సంస్కారం లేదని దుయ్యబట్టారు. మహిళలని కించపరుస్తూ, వారి మానసిక స్థయిరాన్ని దెబ్బతీసేందుకు జగన్ పార్టీ కుట్రలు చేస్తోందని ఫైర్ అయ్యారు. మహిళలపై వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే, జగన్ ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. టీడీపీ పార్టీ మహిళలకి అన్నిరంగాల్లో 33శాతం రిజర్వేషన్లు ఇస్తోందని స్పష్టం చేశారు. మహిళలు ఎదగకూడదనే పగతోనే వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి నారా లోకేశ్ నెల్లూరు పర్యటన సక్సెస్ కావడంతో వైసీపీ నేతలు తట్టుకోలేకపోయారని... ఆ వెంటనే ప్రసన్న కుమార్ రెడ్డి తనపై దుర్మార్గమైన వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భద్రాచలం ఇవో రమాదేవిపై ఎపిలో దాడి

**భద్రాచలం, అక్షిత ప్రతినిధి:**

భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఇవోపై ఎపిలో దాడి జరిగింది. స్వామి వారి భూ ఆక్రమణలను అడ్డుకున్నందుకు దాడి చేశారు. దీంతో దాడిలో ఇవో రమాదేవి తీవ్రంగా గాయపడగా ఆమెను ముటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని పురుషోత్తపట్నంలో ఉన్న ఆలయ భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు ఆలయ ఈవో రమాదేవి వెళ్లారు. దీంతో ఆమెపై గ్రామస్థులు దాడి చేశారు. ఈవోతో పాటు– ఆలయ సిబ్బందిపైనా ఆక్రమణదారులు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్పృహ తప్పి పడిపోయిన ఈవోను ఆలయ సిబ్బంది భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమెతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వినీల్ అస్వస్థతకు గురికావడంతో అతడికి కూడా చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వాళ్లిద్దరూ కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.

# నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులకే కష్టాలు

## టీయూడబ్ల్యూజే డిమాండ్లు న్యాయ సమ్మతమే

## –నాగర్ కర్నూల్ సభలో మంత్రి జూపల్లి










**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి :**

జర్నలిస్టుల గొంతుకగా, వారి సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) చేస్తున్న డిమాండ్లు న్యాయ సమ్మతంగా ఉన్నాయని, జర్నలిజం వృత్తిలో నిజాయితీగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్న జర్నలిస్టుల ఆర్థిక కష్టాలు తనకు తెలుసునని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం నాడు నాగర్ కర్నూల్ లోని రూబీ గార్డెన్స్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) జిల్లా మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఇండ్లు, ఆరోగ్య పథకం లాంటి సంక్షేమ చర్యల కోసం టీయూడబ్ల్యూజే కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కృషికి రాష్ట్ర మంత్రిగా తన సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అయితే జర్నలిజం ముసుగులో అడ్డదారులు పడుతూ, వృత్తికి చెడ్డ పేరు తెస్తున్న వారి పట్ల యూనియన్ కఠినంగా వ్యవహారించాలని మంత్రి జూపల్లి కోరారు. వృత్తి ధర్మాన్ని నీతి, నిజాయితీతో నిర్వహిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం మంత్రిగానే కాకుండా వ్యక్తిగతంగా ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సభకు గౌరవ అతిథిగా హాజరైన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ మాట్లాడుతూ, ఓవైపు జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడుతూనే, మరోవైపు వృత్తిలో నైతిక విలువల పరిరక్షణ కోసం తమ సంఘం కృషి చేస్తుందన్నారు. సమాజ హితం, ప్రజల మేలు కోసం కలాలకు పదునెక్కించే వారు మాత్రమే తమ సంఘం దృష్టిలో జర్నలిస్టులని విరాహత్ అలీ స్పష్టం చేశారు. ఇంకా ఈ సభలో నాగర్ కర్నూల్, కల్వకుర్తి శాసన సభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణలతో పాటు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి తండ్రి కన్నుమూత.. సంతాపం తెలిపిన ప్రముఖులు

తెలుగు సినీ ఇండస్ట్రీలో మరో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విన్నర్ కీరవాణి తండ్రి శివ శక్తి దత్తా కొద్ది సేపటి క్రితం కన్నుమూసారు. వయోభారం కారణంగా ఆయన మృతి చెందినట్టు తెలుస్తుంది. శివ శక్తి దత్తా గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. రచనలకే కాకుండా ఆయనకు చిత్రలేఖనంలో కూడా అసాధారణ ప్రతిభ ఉంది. ఆ మధ్య శివ శక్తి దత్తా ప్రతిభను చూసిన బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ మంత్ర ముగ్దుడయ్యారు. 92 ఏళ్ల వయసులోనూ శివ శక్తి దత్తా ఆర్ట్ అద్భుతంగా గీసారు. స్వయంగా గీసిన దేవుళ్ల చిత్రపటాలు, శివాజీ మహారాజ్ బొమ్మతో ఆయన నివాసం ఓ దేవాలయంలా కనిపిస్తోంది. ఈ దృశ్యాలను అనుపమ్ ఖేర్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి వైరల్ అయ్యాయి.







# స్విమ్మింగ్ రాకపోయిన దాని కోసమే నీళ్లలోకి దూకా..

## హీరోయిన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో సుహాస్ నటిస్తున్న తాజా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఓ భామ అయ్యో రామ చిత్రం జూలై 11న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలో మలయాళ చిత్రం 'జో'తో ప్రేక్షకుల మనసులు గెల్చుకున్న నటి మాళవిక మనోజ్, తొలిసారి తెలుగు తెరకు కథానాయికగా పరిచయం అవుతోంది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా కథానాయిక మాళవిక మీడియాతో ముచ్చటిస్తూ తన అనుభవాలను పంచుకుంది. "తమిళంలో నటించిన 'జో' చిత్రంలో నా నటనను చూసిన దర్శకుడు రామ్ ఈ సినిమాలో నటించమన్నారు. కథ విన్న వెంటనే నాకెంతో నచ్చింది," అని మాళవిక చెప్పింది. ఈ సినిమాలో ఆమె సత్యభామ అనే పాత్రలో కనిపించబోతుంది. ఇది మోడ్రన్, హైపర్, అటిట్యూడ్ ఉన్న గర్ల్ క్యారెక్టర్ అని చెబుతోంది.



# మోడ్రన్ సత్యభామ

'తమిళంలో 'జో' అనే సినిమా చేశాను. అందులో నా అభినయం చూసే ఈ సినిమాకు సెలక్ట్ చేశారు. ముఖ్యంగా ఈ కథ నాకు బాగా నచ్చింది. అందుకే నేనూ ఓకే చెప్పాను. చాలా భిన్నమైన కథ ఇది. ఇందులో నా పాత్ర పేరు సత్యభామ. మోడ్రెన్‌గా, హైపర్‌గా, యాటిట్యూడ్‌తో ఉండే పాత్ర.' అని తెలిపారు కథానాయిక మాళవిక మనోజ్. సుహాస్‌కు జోడీగా ఆమె నటించిన రొమాంటిక్ కామెడీ ఎంటైర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. రామ్ గోధల దర్శకుడు. హరీష్ నల్ల నిర్మాత. ఈ నెల 11న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో మాళవిక మనోజ్ విలేకరులతో ముచ్చటించారు.



# ఆరుగురు పిల్లల తల్లిగా నటించాలన్నారు!

తెరపై తన ప్రవర్తనతో ప్రేక్షకుల్ని కట్టిపడేసే ప్రతిభ గల నటి ఐశ్వర్య రాజేష్. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో ఆమెతో పాటు మీనాక్షి చౌదరి నటించింది. ఆమె అద్భుతమైన అందగత్తె అయినా.. స్క్రీన్ ప్రెజన్స్ విషయంలో ఐశ్వర్య ఆమెకు ఏ మాత్రం తగ్గలేదన్నది నిజం. కెమెరా ముందు ఆమె యాటిట్యూడ్ అలా ఉంటుంది. రీసెంట్‌గా తానా మహాసభల్లో తను పాత్రల్ని సెలక్ట్ చేసుకునే విధానం గురించి మాట్లాడింది ఐశ్వర్య రాజేష్. 'నలుగురు పిల్లలకు తల్లిగా నటించేంత పెద్ద వయసు నాది కాదు. కానీ అలాంటి పాత్ర లభిస్తే మాత్రం వెనకడుగు వేయను. నటి అన్న తర్వాత పాత్రలో ఒదిగిపోవడం ముఖ్యం. అది ఎలాంటి పాత్రయినా సరే. దానికి వయసుతో నిమిత్తం లేదు. నేను చాలా సినిమాల్లో తల్లిగా నటించాను. అలాగే 'సంక్రాంతికి వస్తున్నాం'లో కూడా నేను బిడ్డల తల్లినే. ఆ సినిమాకు సీక్వెల్ చేస్తే.. నీకు ఆరుగురు పిల్లలుంటారని డైరెక్టర్ అనిల్ రావిపూడి చెప్పారు. అయినా సరే.. నేనేం వెనుకాడను.

# విజయ్ సేతుపతి, పూరి సినిమా మొదలైంది

విజయ్ సేతుపతి కథానాయకుడిగా పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో సినిమా ప్రకటించిన నాటి నుంచి ఫిల్మ్ వర్గాల్లో ఈ సినిమా ఓ ఆసక్తికరమైన టాపిక్‌గా నిలిచింది. ఎప్పుడెప్పుడు ఈ సినిమా షూటింగ్ మొదలవుతుందా! అని సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు సోమవారం హైదరాబాద్‌లో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. విజయ్ సేతుపతి, సంయుక్త మీనన్, ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను భారీ సెట్‌లో పూరీ చిత్రీకరిస్తున్నారు. ఎలాంటి బ్రేక్స్ లేకుండా శరవేగంగా షూటింగ్ సాగుతుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాకు 'భవతీ భిక్షాందేహీ' అనే టైటిల్ ప్రస్తుతం ప్రచారంలో ఉంది. పానిండియా ఎంటైర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో టబు, విజయ్‌కుమార్ కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి నిర్మాతలు: పూరీ జగన్నాథ్, జెబి నారాయణరావు కొండ్రోళ్ల, సమర్పణ: ఛార్మీ కౌర్, నిర్మాణం: పూరీ కనెక్ట్స్, జెబి మోహన్ పిక్చర్స్.



# శభాష్ గూడెం ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి %ు% చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి ఆదేశాల మేరకు, మంగళవారం చేర్యాల మండలంలోని శభాష్ గూడెంగ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు రాజుపేట జాన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి ముహూర్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు జాన్ మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల సాకరం దిశగా అడుగేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధులు , గ్రామ కార్యదర్శి రాంబాబు, ఏఈ శ్రీరాముల ఉప్పలయ్య, నరసింహచారి, గంగి బాబు , చీకోటి నరసింహులు, మేకల రాజు, గంజి ఆంజనేయులు, మరియు గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాయడానికి ప్రయత్నం చేస్తూ 44 చట్టాలను నాలుగు కోడలుగా చేయాలని చూస్తుంది అట్టి లేబర్ కోడలు అమలు అయితే కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా పోతాయి అందుకని కేంద్ర ప్రభుత్వం నాలుగు కోళ్లను అమలు చేయకుండా వాపస్ తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మరియు జూలై 9 జరిగే దేశవ్యాపిత సమ్మెను కార్మికులు కర్షకులు రైతులు రైతు కూలీలు అత్యధికంగా పాల్గొని దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలుపుతూ ఈ సమ్మెను అన్ని వర్గాల ప్రయాణం జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను కోరారు.

# కేటీఆర్ డ్రామాలు కట్టిపెట్టాలి

### చర్చించాలంటే అసెంబ్లీకి రావాలి

### దమ్ముంటే కేసీఆర్‌ని తీసుకుని రా

### కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

కేటీఆర్‌పై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కెటిఆర్ డ్రామాలు ఆడడం ఆపేయాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో కలిసి ఆయన మంగళవారం అసెంబ్లీ వద్ద విలేకరుతో మాట్లాడారు. కేటీఆర్ ప్రెస్‌క్లబ్‌కు వచ్చి మాట్లాడిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ముంటే కేసీఆర్‌ను తీసుకుని రావాలని సవాల్ విసిరారు. కేటీఆర్ స్థాయికి తగ్గట్లుగా మాట్లాడాలని.. చిల్లర చేష్టలు మానుకోవాలని హెచ్చరించారు. కేసీఆర్ లెటర్ ఇస్తే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చినట్లే ఏక కాలంలో రైతు రుణమాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమని చెప్పారు. కేటీఆర్‌వి చిల్లర ప్రయత్నాలు అని విమర్శించారు. కేటీఆర్‌ని చూస్తే జాలి వేస్తోందని ఎద్దేవా చేశారు. కేటీఆర్ చర్చించడానికి అసెంబ్లీ ఉందని గుర్తుచేశారు. కేసీఆర్ కంటే రేవంత్‌రెడ్డిది పెద్ద స్థాయి అని ఉద్ఘాటించారు. కేటీఆర్‌కి దమ్ముంటే కేసీఆర్‌ని అసెంబ్లీకి తీసుకురావాలని సవాల్ విసిరారు. తమకి అనుకూలంగా రాస్తే అందరి మీడియా, వ్యతిరేకంగా రాస్తే ఆంధ్రా మీడియానా అని ప్రశ్నించారు. ఆంధ్రజ్యోతి తెలంగాణ ఉద్యమానికి ఏం చేసిందో కేసీఆర్‌ని అడిగితే తెలుస్తోందని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. తెలంగాణ మీ జాగీరా?. సాగరహారం జరుగుతుంటే ఎక్కడ ఉన్నారు. సాగరహారం జరిగిన రోజుల్లో మీ మొహాలు ఎక్కడున్నాయి. తెలంగాణ ఉద్యమంలో కొట్లాడిన వాళ్లం మేము. సారా అమ్ముతారు జై తెలంగాణ అంటారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తారు.. జై తెలంగాణ అంటారు. బీఆర్ఎస్ పేరు పెట్టుకున్నాక తెలంగాణతో మీకు సంబంధం ఏంటి?. నీ చెల్లి కవిత ఫోన్‌ని ట్యాపింగ్ చేసి అణగదొక్కావ్. మీ చెల్లి వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం ఉందా?. తెలంగాణ ప్రజలను మోసం చేసిన దొంగలు మీరు. రేవంత్‌రెడ్డితో పోలిక పెట్టుకోవడానికి అర్హతే లేదు మీకు. నమ్మించి మోసం చేయడమే మీ అయ్య సంస్కృతి. ఆంధ్రా తెలంగాణ అంటూ సెంటిమెంట్ రెచ్చగొడుతున్నారు. వాళ్లకి అనుకూలంగా ఉంటే మంచి మీడియానా? లేకపోతే చెడ్డ మీడియానా?. బీఆర్ఎస్ పార్టీని మీ నలుగురు తప్ప.. ఎవరూ సపోర్ట్ చేయడం లేదు. కేసీఆర్‌కి రావడం చేతకాక బచ్చగాడిని పంపుతారా. మాకు సానుభూతి ఉంది కాబట్టే హాస్పిటల్‌కి వెళ్లి కేసీఆర్‌ని పరామర్శిస్తున్నాం. బావ, బామ్మర్దులతో పాటు చెల్లి ఇప్పుడు పోటీలోకి వచ్చింది. అందరూ కలిసినా రేవంత్‌ని ఏం చేయలేకపోయారు. పిచ్చిమాటలు మాట్లాడితే మా తడాఖా చూపిస్తాం. మొన్నటి ఎన్నికల్లో కేటీ-ఆర్ ఫోన్ ట్యాపింగ్ చేయకపోతే కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు- వచ్చేవి' అని అద్దంకి దయాకర్ ధీమా వ్యక్తం చేశారు.

# సిగాచి పరిశ్రమలో ఎన్‌డిఎంఎం బృందం పరిశీలన


### యాజమాన్యం నిర్లక్ష్యమేకారణమని వ్యాఖ్య

### క్షతగాత్రుల్లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ-(ఎన్‌డిఎంఎ) బృందం పరిశీలిచింది. అనంతరం నిర్వహణ లోపాలపై సిగాచీ యాజమాన్యంపై ఎన్‌డిఎంఎ ప్రశ్నల వర్షం కురిపించింది. యాజమాన్యం సరిగ్గా సమాధానం ఇవ్వకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంస్థ అధికారుల స్పందనపై బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. రసాయన పరిశ్రమ గురించి తమకు తెలుసని, పేలుడు ఎలా సంభవించిందో చెప్పాలని వ్యాఖ్యానించింది. ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని ప్రాథమికంగా అంచనా వేసింది. ఇదిలావుంటే సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఇప్పటివరకూ 44 మంది ప్రాణాలు కోల్పోయారు. పాశమైలారం సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతుల సంఖ్య 44కు చేరింది. ఈ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో ఇద్దరు మృతి చెందారు. పనేషియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆరిఫ్, ధ్రువ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అఖిలేశ్వర్ మృతి చెందారు.

# నాంపల్లిలో వివిధ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్








### - భూభారతి దరఖాస్తులన్నిటిని ఆగస్టు 14 లోగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### - డాక్టర్ భవానిని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి మండల కేంద్రంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వివిధ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పిస్తుండడం పట్ల నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవానిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. అంతేకాక రోగులకు వారి సహాయకులకు బంధువులకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పిస్తుండడం పట్ల కూడా ఆమె అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు సిబ్బంది ఇలాగే మంచి వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు రోగులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవాని తో ఆమె మాట్లాడి గత నెల ఎన్ని కాన్పులు చేశారని అడగగా రెండు కాన్పులు చేసినట్లు డాక్టర్ తెలిపారు. ఆసుపత్రి ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాక మంగళవారం డాక్టర్ భవాని రోగులకు ఆరోగ్య విద్య పై అవగాహన కల్పిస్తుండగా రోగులతో పాటు వారి భర్త లు బంధువులు కూడా ఈ అవగాహన కార్యక్రమానికి హాజరు కావడం పట్ల డాక్టర్ భవాని ని కలెక్టర్ అభినందించారు. ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేయించి మొక్కలు నాటేందుకు డాక్టర్ చర్యలు తీసుకుంటుండడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ భవానిని ప్రత్యేకంగా అభినందిస్తూ ఇలాగే విధులు నిర్వహించాలని చెప్పారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కేజీబీవీనీ సందర్శించి కేజీబీవీలో విద్యార్థులకు అందిస్తున్న విద్య భోజనం తదితర సౌకర్యాలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. టాయిలెట్ సమస్యను ఇతర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిపై నివేదిక పంపించాలని ఎంపీడీవో శ్రీనివాస శర్మను ఆదేశించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి దరఖాస్తులన్నింటిని ఆగస్టు 14 లోగా పరిష్కరించాలని తహసిల్దార్ జి. దేవసింగ్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి,ఎం పి ఓ ఝాన్సీ, ఆర్ఐ విజయ, తదితరులు ఉన్నారు.

# చెరువుకుంటల్లో కి నీటిని విడుదల చేయాలి

### టిడిపి రాష్ట్ర నాయకులు ఒగ్గు రాజు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



ఈసారి రైతులు వర్షానికి ఎదురుచూపులతో సగం కాలం గడిచినప్పటికీ, వర్షాలు కురవక రైతులు విత్తనాలు పెట్టి, వారి నాటు పొలాలు సాగు చేయకుండా వర్షం కోసం ఎదురుచూస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఒగ్గురాజు అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలోని తపాస్పల్లి రిజర్వాయర్ మరియు లద్నూర్ రిజర్వాయర్ లోకి బొమ్మకూరు నుండి వచ్చే నీటి పంపులను వేగవంతం చేసి జనగామ నియోజకవర్గంలోని చెరువులను కుంటలను నింపి గ్రౌండ్ వాటర్ పెరిగేలా చూడాలని జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరు ప్రతాప్ రెడ్డి తక్షణమే ఈ నీటి పంపులపై దృష్టి పెట్టాలని, కోరుతూ రైతులకు రైతుబంధు రుణమాఫీల డబ్బులు రైతువ్యవసాయానికి ప్రధానం కాదు, రైతు వ్యవసాయం చేయాలంటే సమృద్ధికరమైన గ్రౌండ్ వాటర్ ఉండాలి గత సంవత్సరంలో కూడా జనగామ నియోజకవర్గంలోని తపస్పల్లి రిజర్వాయర్లో నిల్వ ఉన్నటువంటి నీటిని ఇక్కడ ప్రాంతంలో నీ చెరువులను నింపకుండా పక్క నియోజకవర్గాలైనటువంటి సిద్దిపేట మరియు ఆలేరు ప్రాంతాలకు నీటిని తరలించి ఇక్కడ ఉన్నటువంటి రైతులకు అన్యాయం చేయడం జరిగింది. కావున ఈసారి ముందుగా జనగామ నియోజకవర్గంలోని చెరువులను నింపిన తర్వాతనే మిగతా పక్క కాన్స్టెన్సీలకు ఇవ్వాలని కోరుతూ లేని పక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలుగుదేశం పార్టీగా హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎండి ఇక్బాల్, పాము శివలింగం, వాసం బిక్షపతి, కనుక చంద్రారెడ్డి, పుట్ట సంపత్తు, తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మల రమేష్ అరెస్ట్

**మిర్యాలగూడ, జూలై 8 అక్షిత ప్రతినిధి :**

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన నిమ్మల రమేష్ నిషేధిత జాతీయ పక్షి నెమలి? జింక, అడవి పందిలను వేటాడి కోసి మాంసం విక్రయిస్తుండగా అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖరరాజు తెలిపారు. మంగళవారం రాత్రి జారీ చేసిన ప్రకటనలో ఈ విషయం వెల్లడించారు. ఈ ఘటన మార్చి 23న జరగగా వేములపల్లి ఏస్ఐ వెంకటేశ్వర్లు అతని కోసం వెతకగా పరారయ్యాడని తెలిపారు. మంగళవారం అతన్ని అరెస్టు చేసి కోర్టులో




హాజరు పరచినట్లు, మేజిస్ట్రేట్ జ్యుడీషియల్ కస్టడీ పంపుతూ ఆదేశించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్ ఉన్నారు. ఎయిర్ రైఫిల్స్, 3 కత్తులు, పుచ్చులు? వలలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

# చెక్ డ్యామ్ ఎదురుగా అడ్డుకట్ట అక్రమం

### సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు



**మిర్యాలగూడ, జులై 8 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామ శివారులోని అంబటిపల్లి చెరువు వరద నీరు వెళ్ళు చెక్ డ్యామ్ కు ముందు అక్రమ అడ్డుకట్టను తొలగించాలని దైద రవీందర్ మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్, నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగపాడు గ్రామ శివారులోని 264 265 సర్వే నెంబర్ల మధ్య కొంత ప్రభుత్వ భూమిఉందని, అట్టి ప్రభుత్వ భూమి ముందు చెక్ డాం ఏర్పాటు చేశారని, వరద విపత్తు సమయంలో ఈ చెక్ డ్యామ్ ద్వారానే భారీ వరద నీరు కిందకు వెళుతుం దన్నారు. చెక్ డ్యామ్ ముందు ఉన్న స్థలాన్ని ఒక వ్యక్తి ఆక్రమించుకొని అక్రమ అడ్డుకట్ట వేసి, భూమిని ఆక్రమించుకున్నాడని ఆరోపించాడు. దానివలన రైతులు, సమీప తాండ ప్రజలు ఇబ్బందులు పడతారని అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి అడ్డుకట్ట తొలగించాలని కోరారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యానికి మేలు

**శాలిగౌరారం జూలై 8 అక్షిత న్యూస్ :**

ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని లయన్స్ క్లబ్ జోన్ ఛైర్మెన్ బుడిగె శ్రీనివాసులు అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ లయన్ రేపాల మదన్ మోహన్ పుట్టిన రోజు సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి శ్వేత మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకొని నెల నెల పరీక్షలు




చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ డిసీ డెంకల సత్యనారాయణ,క్లబ్ కార్యదర్శి దామెర్ల శ్రీనివాస్, మెంబర్లు రామడుగు వెంకట్రామ శర్మ, వావిలాల రామలింగయ్య శర్మ,గండూరి విజయ, బట్ట చిన సైదులు, గుండ్ల రామ్మూర్తి, పిహెచ్ ఎన్ రాములమ్మ, సూపర్ వైజర్లు దయామణి, హెల్త్ అసిస్టెంట్లు,ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



వార్త 8లో

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి

బుధవారం, 9 జూలై 2025

పేజీలు : 8

# రైతుల సంక్షేమమే ధ్యేయం

## బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, దామరచర్ల, మాడుగులపల్లి మండల రైతులకు ఎన్ఎఫ్ఎస్ఎం స్కీం కింద చిరు సంచుల కంది రకాలు ఎల్ఆర్జి 52, పిఆర్జి 176, పిఆర్జిఎల్ఆర్ 105 రకాలను ఉచితంగా మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ రైతులకు పంపిణీ చేశారు.



వార్త 2లో



## లేబర్ కోడ్ల రద్దు కోరుతూ సమ్మె

వార్త 8లో



## ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్‌లో స్కాంను నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

వార్త 8లో

## ఘనంగా సీత్ల పండుగ



ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం చేరుకొమ్ముతండా లో పూసల కార్తీ మొదటివారం మంగళవారం రోజు వర్షాలు సమవృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని పశువులు మరియు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని తండా పెద్ద (నాయక్) భూక్య మంగ్య జమ్లు ఆధ్వర్యములో గిరిజన లంబాడీలు అందరు కలసి డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి ప్రకృతి దేవతలు సీత్ల భవాని నీ తమ భక్తి శ్రద్ధలుతో కూల్చుకొన్నారు.

## నేరేడలో ఘనంగా మొహర్రం వేడుకలు

వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరడ గ్రామంలో మొహర్రం వేడుకలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పటేల్ ఆలస్యం నరసింహారావు మాట్లాడుతూ గ్రామంలో 100 ఏళ్లకు పైగా సాంప్రదాయ పద్ధతులతో మొహర్రం జరుగుతుందని అన్నారు. ఇక్కడ ప్రధానంగా మొహరం నెలవంక కనబడిన దగ్గర్నుంచి మొహర్రం 10వ రోజు వరకు మద్యం మాంసం ముట్టరు మా గ్రామ ప్రత్యేకత అని అన్నారు.



వార్త 2లో



## అపర భగీరథుడు వైఎస్ఆర్... మాజీ సర్పంచ్ ఎర్నేని

వార్త 8లో

# గుంతల మయంగా మారిన రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయాలి

## అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడపాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల వ్యాప్తంగా అస్తవ్యస్తంగా మారి నరక కూపాలుగా మారుతున్న రోడ్లను వెంటనే ఆర్%�c%బి అధికారులు పర్యవేక్షించి మరమ్మతులు చేయాలని, అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో కూరేళ్ళ నరసింహ చారి అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గత సంవత్సరం కురిసిన వర్షాలకు రోడ్లు ధ్వంసమై గుంతల మయంగా మారి ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మనబోలు వేములకొండ రోడ్లలో బస్సులు పునరుద్ధరించాక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. అన్ని ప్రధాన రూట్లలో రోడ్లు ధ్వంసం అయితే ఆర్ అండ్ బి అధికారులు నిధులు లేవని చేతులెత్తేస్తున్నారు తప్ప కనీసం తాత్కాలిక మరమ్మతులు చేయడానికి కూడా ముందుకు రావడంలేదని ఇప్పటికీ ఏ ఒక్క దగ్గర కూడా తట్టడు మట్టి పోసిన దాఖలాలు లేవని అన్నారు. రామన్నపేట నుండి అమ్మనబోలు రూటు మరియు కక్కిరేణి రుట్లలో రోడ్లు అద్వానంగా తయారయ్యాయని ఆ రోడ్లను చూసి కనీసం గ్రామాల్లోకి బస్సులు కూడా రావడం లేదని వాపోయారు. వెంటనే అంతర్గత రోడ్ల సమస్యలు పరిష్కారం చేసి బస్సులు పునరుద్ధరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నబోయిన విజయభాస్కర్, గొరిగెసోములు, బావండ్ల పల్లి బాలరాజు,నాగటి ఉపేందర్,గాదె నరేందర్,ఎండి రషీద్,వేముల సైదులు, తొలుపునూరి శ్రీనివాస్,మేడి గణేష్, ఆవనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయం

## బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, దామరచర్ల, మాడుగులపల్లి మండల రైతులకు ఎన్ఎఫ్ఎస్ఎం స్కీం కింద చిరు సంచుల కంది రకాలు ఎల్ఆర్జి 52, పిఆర్జి 176, పిఆర్జిఎల్ఆర్ 105 రకాలను ఉచితంగా మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ రైతులకు పంపిణీ చేశారు. ముందుగా మిర్యాలగూడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయక్, మలి కాంతారెడ్డి, ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ ధీరావత్ సైదానాయక్, మాడ్గులపల్లి, వేములపల్లి, అడవిదేవులపల్లి మండల వ్యవసాయ అధికారులు శివరాం, ఋష్యేంద్రమణి, జి.సరిత, హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా మెహ్రీన్, ఏఈవోలు సైదులు, పార్వతి, ప్రియాంక, నరేష్, లావణ్య, రమేష్ రెడ్డి, అఫ్రీన్, రైతులు పాల్గొన్నారు.

# నేరేడలో ఘనంగా మొహర్రం వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరడ గ్రామంలో మొహర్రం వేడుకలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పటేల్ ఆలస్యం నరసింహారావు మాట్లాడుతూ గ్రామంలో 100 ఏళ్లకు పైగా సాంప్రదాయ పద్ధతులతో మొహర్రం జరుగుతుందని అన్నారు. ఇక్కడ ప్రధానంగా మొహరం నెలవంక కనబడిన దగ్గర్నుంచి మొహర్రం 10వ రోజు వరకు మద్యం మాంసం ముట్టరు మా గ్రామ ప్రత్యేకత అని అన్నారు. మా గ్రామంలో అన్ని కుల మతాలు బేధాలు లేకుండా ఈ పండుగని ఘనంగా అందరూ కలిసి నిర్వహించుకుంటారు. సోమవారం యౌమి ఆశుర అనగా మొహర్రం 10వ రోజు చివరి రోజు హజరత్ ఇమామే హసన్ హుస్సేన్ బలిదానాలకి గుర్తు చేసుకుంటూ వారి యొక్క ఆకారాలు పిర్ల రూపంలో తయారుచేసి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో బెల్లంతో చేసిన పానకాన్ని తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ గ్రామంలో ప్రత్యేకంగా అన్ని కులాల వాళ్ళు కలిసిమెలిసి ఈ పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు అని ఆలస్యం నరసింహారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం నరసింహారావు పటేల్ మంకెన రమేష్ ఆలస్యం పెద్ద నరసింహారావు కిలారు భూషయ్య ఆలస్యం మధు ఆలస్యం ప్రసాద్ ఆలస్యం నాగేశ్వరరావు వంకాయలపాటి సాయి కృష్ణ వంకాయలపాటి మాధవరావు నున్న తాజుద్దీన్ వడ్డేపూడి కృష్ణ వడ్డెపూడి ముత్తయ్య ముజావర్ మదార్ సాహెబ్ పులిపాటి ఉపేందర్ అఫ్జల్ సొంధు సాహెబ్ జానీ మియా రాంపురం దూసరి గోపాలరావు దూసరి నేతాజీ పంగిడి బుజ్జా సైదా జగ్గయ్యపేట కోట బుచ్చులు పగిలపల్లి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.



# పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

ఇందిరమ్మ ఇల్లులబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలిటీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి నంగునూర్ మండల పరిధిలోని గట్లమల్యాల, ఘనపూర్, బద్దిపడగ, మరియు అంకుషపూర్, నర్మెట్ట గ్రామలలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేస్తు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాలమేరకు మంజూరు పత్రాలు అందజేశారు. వెంటనే ఇండ్లకు ముగ్గుపోసి ఇంటి నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇది పూర్తిగా పేదల ప్రభుత్వం కనుకనే నిజమైన పేదలకు ఇండ్లను మంజూరు చేస్తున్నామన్నారు.ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లు దేవుడు పేద ప్రజలకు ఇచ్చిన ఒక వరం లాంటిదన్నరు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లును త్వరగా పూర్తిచేసుకొని పండగ వాతావరణం లో గృహప్రవేశం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అధికారులు ఎంపీడీఓ లక్ష్మప్ప,హౌసింగ్ ఏఈ వివేక్ రుద్ర, పంచాయతీ కార్యదర్శులు,రమేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్, ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్, యువజన జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ లు తిప్పని రమేష్, రవీంద్ర చారి, చేర్యాల బాలయ్య,విక్రమ్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ ష్,బాబు రాజు, లు పాల్గొన్నారు.



# తాళ్ల చెరువు అభివృద్ధి ...22వ వార్డు వనపర్తి నగర అభివృద్ధికి నిదర్శనం

### బిఆర్ఎస్ హయాంలో పట్టణ ముఖచిత్రం మార్చిన నిరంజన్ రెడ్డి

### అభివృద్ధిని నిలబెట్టలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం - నందిమళ్ళ అశోక్





**వనపర్తి, అక్షిత ప్రతినిధి**

వనపర్తి పట్టణంలోని 22వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ నేతలు మంగళవారం పర్యటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పి. రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు. వార్డులోని ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నందిమల్ల అశోక్ మాట్లాడుతూ %-% “22వ వార్డు అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలవడం వెనుక సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషి ఉంది. శిథిలావస్థకు చేరిన తాళ్ల చెరువును పునరుద్ధరించి, కోట్ల రూపాయల నిధులతో కట్ట, అలుగు, సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ ఏర్పాటు చేశారు. పానగల్ రోడ్డుకు లింక్ చేస్తూ కాశీం నగర్ వరకు బైపాస్ రోడ్డు నిర్మించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి రోడ్ల విస్తరణ చేపట్టారు. వార్డులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మాజీ ఎమ్మెల్యే సురవరం ప్రతాప్ రెడ్డి విగ్రహం, బస్ షెల్టర్, వెటర్నరీ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందిస్తూ అభివృద్ధికి దారితీశారు” అని వివరించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని కాపాడుకోలేని పరిస్థితిలో ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకుని రోడ్ల విస్తరణ పూర్తి చేయాలని, తాళ్ల చెరువు ట్యాంక్‌బండ్‌ను పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. పర్యటనలో మహిళలు మాట్లాడుతూ %-% “420 హామీలు, 6 గ్యారంటీలు చెప్పి మోసం చేశారు. మహిళలకు రూ.2500, ఆసరా పింఛన్లు రూ.4000, గ్యాస్ సబ్సిడీ, ఇళ్ల ప్రకటనలు చేసి ఏమీ ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది. మా తరఫున బిఆర్ఎస్ పోరాడాలి, మేము అండగా ఉంటాం” అని తెలిపారు. మజీద్ ప్రాంతంలో ఉన్న మదరసా పాఠశాలను సందర్శించిన నేతలు విద్యార్థులు, ఉపాధ్యాయులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. వార్డులో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని నందిమల్ల అశోక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంధం పరంజ్యోతి, ఉంగ్లం తిరుమల్, నాగన్న యాదవ్, స్టార్ రహీమ్, గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, సూర్యవంశం గిరి, సునీల్ వాల్మీకి, బెంగాలీ రఘు, నందిమల్ల రమేష్, కె. నాగరాజు, వడ్డే శివ, ఏ.కె. పాషా, యుగంధర్ రెడ్డి, ముని కుమార్, అనపటి రాము, బాలరాజు, రామ్ చంద్రయ్య, ఖాదర్, వెంకట్ స్వామి, తోట శ్రీను, జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది: ఎమ్మెల్యే మేఘారెడ్డి.

### లింక్ కెనాల్‌లు పూర్తి అయితేనే సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

**వనపర్తి, అక్షిత ప్రతినిధి**





వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం కంకణబద్ధమై ఉన్నట్లు వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఎల్లూరు పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద మోటార్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గానికి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందడం లేదని విమర్శించారు. బుద్ధారం ఎడమ కాలువ, కూడి కాలువ, జాగిర్దార్ కాలువల నుంచి వచ్చే నీరు ఆయకట్టుకు సరిపోవడం లేదని పేర్కొన్నారు. ఏదుల రిజర్వాయర్ నుంచి కే.ఎల్.ఐ కాలువకు లింక్ కెనాల్ ఏర్పాటైతే సాగునీటి సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారమవుతుందన్నారు. గతంలో బిఆర్ఎస్ నేతలు ఈ పథకం 90 శాతం పూర్తయ్యిందని, 10 శాతం మిగిలిందని చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. కానీ వాస్తవానికి లింక్ కెనాళ్లు ఇంకా పూర్తవలసి ఉందని గుర్తుచేశారు. ఇకపై చర్యల భాగంగా %-%1.ఏదుల చెరువును జంగమయ్యపల్లి ఈదుల చెరువుతో అనుసంధానించనున్నారు. 2.బుద్ధారం స్టేజ్-2 రిజర్వాయర్ నిర్మాణానికి రూ.78 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. 3.గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. 4.అలాగే %ఙ8, ఙ%5 కాలువల వెడల్పు పెంచేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సీత్లా భవాని పండగ




**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తిరుమలగిరి మండల కేంద్రం మర్రికుంట తండా గ్రామపంచాయతీ లో గిరిజన బంజారా సంస్కృతి సీత్లా భవాని పండగను గిరిజనులు ఘనంగా నిర్వహించారు. గిరిజనులు పశు సంపద, రక్షణ కోసం, వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని ప్రాచీన కాలం నుంచి ఆనవాయితీ వస్తున్న సీత్లా పండుగ ఉత్సవాలు గిరిజనులు ప్రత్యేక భక్తి శ్రద్ధ తో జరుపుకుంటాము అన్నారు. వర్షాకాలం ప్రారంభంలో పెద్ద పూసల పార్టీలో గిరిజన తండాల్లో సీత్లా పండుగ సందడి కనిపిస్తుంది అన్ని గిరిజన తెగల్లో ఈ పండుగ జరుపుకోవడం విశేషం స్థానికంగా ఈ పండుగను దాటుడు పండుగగా కూడా గిరిజనులు పిలుస్తారు. పూర్వం గిరిజనుల పెద్ద మనిషి లో కలలోకి సీత్లా మాత గిరిజనులు ఏడుగురు దేవతల్లో చిన్నదైనా సీత్లా దేవత కనిపించి తనను పూజిస్తే పశుసంపద దక్కుతుందని చెప్పడంతో అప్పటినుండి గిరిజన తండాల్లో ఈ పండుగను జరుపుకోవడం ఆనవయితిగా వస్తుంది అన్నారు. ఈ పండుగ రాష్ట్రవ్యాప్తంగా గిరిజన వాసులను అందరము ఒకేసారి గా జరుపుకోవడం చాలా సంతోషకరం అని గ్రామ ప్రజలు గిరిజన వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దమనుషులు గిరిజన సోదర,సోదరిమణులు అందరూ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

### బాధిత కుటుంబానికి 10,000 తక్షణ సహాయం

**వనపర్తి, అక్షిత ప్రతినిధి**

పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన వెల్డింగ్ కృష్ణయ్య సోమవారం రాత్రి కనిమెట్ట జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కృష్ణయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, ప్రమాదానికి గల కారణాలను స్థానిక ఎస్సై ఈ. శివకుమార్ వద్దకు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తక్షణ సహాయంగా రూ.10,000ను కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కె. రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు కొమ్ము వెంకటస్వామి, మాజీ ఎంపీపీ టి. రఘు ప్రసాద్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పక్కాగా ఫీవర్ సర్వే చేపట్టాలి...!

## టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి...!!

## డాక్టర్లు అందుబాటులో ఉండాలి...!!!

## దోమల నివారణకు నిరంతర చర్యలు...!!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో ప్రణాళికాబద్ధంగా ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టాలని...జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం నుండి ప్రారంభమైన ఫీవర్ సర్వే ను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ముందుగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి వెళ్లిన కలెక్టర్..100 రోజుల టీబీ ముక్తా భారత్ క్యాంపెయిన్ లో భాగం గా.. టీబీ బారిన పడిన వారిని.. అలాగే వ్యాధి లక్షణాలు ఉన్న వారిని ఎలా గుర్తిస్తున్నారు... యాక్షన్ ప్లాన్ ఎలా చేసారు, సరిపడా మెడిసన్ లు ఉన్నాయా, ల్యాబ్ లో.. నిరార్ధణ పరీక్ష కు కావలిసిన పరికరాలు ఉన్నాయా అని మెడికల్ అధికారులను అడిగి..ఆశ వర్కర్ లతో మాట్లాడి ఫీవర్ సర్వే పైన పలు సూచనలు ఇచ్చారు. టి బి ముక్తా భారత్ అభియాన్ లో లో భాగంగా క్యాంపు లను నిర్వహించి.. టి బి బారిన పడిన వారిని అలాగే, వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించాలన్నారు..ప్రభావిత వ్యాధి గ్రస్తులను గుర్తించి పరీక్ష లు చేయించాలన్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా.. వైద్యులు అప్రమత్తంగా ఉండాలని నిరంతరం రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం 13వ వార్డులో జరుగుతున్న ఫీవర్ సర్వే ను కలెక్టర్ పరిశీలించి.. జ్వరం, దగ్గు, ఒంటి నొప్పుల వంటి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి అవసరమైన పరీక్షలు, వైద్య సేవలు అందించాలన్నారు. ఇప్పటి వరకు ఎన్ని కేసులని గుర్తించారని అడిగి తెలుసుకున్నారు . ఇంటింటి ఫీవర్ సర్వేను అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని మెడికల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. హెల్త్, మున్సిపల్, పంచాయతీ శాఖ అధికారులు తో మున్సిపాలిటీ లలో, గ్రామాలలో సమన్వయముగా పని చేసి..దోమలు వ్యాప్తి చెందకుండా డ్రై డే, యాంటీ లార్వాల్ స్ప్రే ప్రక్రియను ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ఈరోజు జనగామ పట్టణం కి సంబందించి మెడికల్ అధికారులు 953 ఇళ్ల ల్లో ఫీవర్ సర్వే చేయగ.. 11 మంది జ్వరం బారిన పడినట్లు గుర్తించారు. ఈ కార్యక్రమం లో మెడికల్ అధికారి శ్రీ తేజ, సూపరవైజర్ రమేష్, ఇతర మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భౌతిక శాస్త్రంలో డాక్టర్ సి.కళ్యాణికి పీ.హెచ్.డి



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

హైదరాబాదు అక్షిత ప్రతినిధి.. హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని సి. కళ్యాణి డాక్టరేట్ కు అర్హత సాధించారు. అల్యూమినియం, మాంగనీస్ డోప్డ్ జింక్ ఆక్సైడ్ నానోపార్టికల్స్ యొక్క నిర్మాణ, విద్యుద్వాహక, విద్యుత్, ఆప్టికల్ లక్షణాలపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఐ.వీ.సుబ్బారెడ్డి, డాక్టర్ మిస్సక్ స్వరూప్ రాజ్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. కో-ప్రెసిపిటేషన్ టెక్నిక్ ఉపయోగించి స్వచ్ఛమైన, డోప్డ్ జింక్ ఆక్సైడ్ నానోపార్టికల్స్ ను సంశ్లేషణ చేయడంపై ఆమె అధ్యయనం దృష్టి సారించిందన్నారు. అల్యూమినియం, మాంగనీసుతో డోప్డ్ జింక్ ఆక్సైడ్ డోపింగ్ ద్వారా నిర్మాణ, విద్యుత్, డైఎలెక్ట్రిక్, ఆప్టికల్ లక్షణాలను గణనీయంగా ప్రభావితం చేసిందని పరిశోధన వెల్లడించినట్టు తెలిపారు. ఈ పరిశోధనలు ఆప్టోఎలక్ట్రానిక్స్, డైఎలెక్ట్రిక్ పరికరాలు, సెన్సార్లు, స్పింట్రోనిక్స్, ఉత్ప్రేరకం, బయోమెడికల్ టెక్నాలజీలలో సంభావ్య అనువర్తనాలను తెరుస్తాయని వివరించారు.డాక్టర్ కళ్యాణి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వం విద్యకి పెద్దపీఠ...!

## ఇంటర్ అడ్మిషన్ లు పెరగాలి...!!

## పదవ తరగతి పాస్ అయిన విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చేరాలి...!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని...ప్రభుత్వ విద్య సంస్థ లలోనే ఉచితంగా మెరుగైన విద్య



దొరుకుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఇంటర్ అడ్మిషన్ లపై ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ రివ్యూ లో కలెక్టర్ మాట్లాడుతూ..ఇంటర్ అడ్మిషన్ల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఎన్‌రోల్ మెంట్, మైనర్ రిపేర్ లు , విద్యార్తుల వసతి, ఇతర మౌలిక సదుపాయాలు తదితర అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. జూనియర్ కళాశాలలో పూర్తి స్థాయి అడ్మిషన్స్ లు జరిగేలా చర్యలు తీసుకోవాలని, పదవ తరగతి పాస్ అయిన ప్రతీ విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదివేల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అవసరం ఉన్న విద్యార్థులకు వివిధ సంక్షేమ హాస్టల్ లో వసతి సౌకర్యాలను కూడా కల్పించాలన్నారు. జూనియర్ కళాశాలలో సివిల్ వర్క్, విద్యుత్ సరఫరా, పారిశుధ్య, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పన, మైనర్ రిపేర్ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని... నిధులను సద్వినియోగం చేసుకుంటూ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలన్నారు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అన్ని కళాశాల లలో సౌకర్యాలు ఉండాలన్నారు. లెక్చరర్స్ కూడా సకాలంలో కళాశాలకు హాజరు కావాలన్నారు.. ఎప్పటికప్పుడు విద్యార్థుల సామర్థ్యన్ని పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్, డి. ఈ. ఓ, వివిధ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆర్టీఐ మిర్యాలగూడ మండల అధ్యక్షుడిగా అశోక్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సమాచార హక్కు చట్టం - 2005 సమాచార హక్కు సాధన సమితి మిర్యాలగూడ మండల అధ్యక్షుడిగా కట్టే అశోక్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని సమితి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చిలుముల కొండలు, దేవులపల్లి కార్తీక్ రాజులు అందజేశారు. మంగళవారం స్థానిక ఎన్ఎస్పీ అతిథి గృహంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు పత్రాలను అంద చేసి వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ఒక వజ్రాయుధం అని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చట్టం గురించి చైతన్య పరచాలని కోరారు.



# జనం గుండెల్లో చిరస్థాయి గా నిలిచిన మహానాయకుడు వైఎస్ఆర్

## -జయంతి కార్యక్రమం లో పాల్గొన్న మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాజకీయాలు వర్గాలకతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం అందించి జనం గుండెల్లో మహా నేతగా చిరస్థాయిగా ఒక దేవుడిగా పేద ప్రజల పెన్నిధిగా నిలిచిపోయిన మహానుభావుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలోజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పండితాపురం బస్టాండ్ సెంటర్ లోఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం ను శుభ్రపరచి కొత్తగా రంగులు వేయించి అలంకరణ చేశారు.మంగళవారం నాడు జరిగిన జయంతి సందర్భంగా మల్లి బాబు యాదవ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సాహల మధ్య స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలించిన కాలం స్వర్ణ యుగము గా నిలిచిపోయిందని వారు ప్రవేశపెట్టిన పథకాలు దేశ చరిత్రలో అంతకుముందు ఎవరు ప్రారంభించలేదని 108 104, ఆరోగ్య శ్రీ పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రైతులకు ఉచిత విద్యుత్తు రూపాయికి కిలో బియ్యం ఇందిరమ్మ ఇండ్ల పథకం జల యజ్ఞం కార్యక్రమంలో 86 ప్రాజెక్టుల నిర్మాణం లాంటి సంక్షేమ పథకాలు ఈ దేశానికి స్ఫూర్తిగా నిలిచిపోయాయని ఆ పథకాలను దేశమంతటా కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా కొనసాగించడం జరిగిందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. 2003 వరకు వరుస ఓటములతో ఉన్న కాంగ్రెస్ పార్టీని నట్ట నడిమి ఎండను సైతం లెక్కచేయకుండా దాదాపు 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేసి కరువు తో అల్లాడుతున్న ప్రజలను నిరుద్యోగ వ్యవస్థను విద్యుత్ సమస్యతో అల్లాడుతున్న రైతులను డబ్బులు లేక ఉన్నత చదువు చదవలేని విద్యార్థులను ఉండటానికి ఇల్లు లేని నిరుపేదలను చూసి చలించి పోయిన ఆ మహానుభావుడు కాంగ్రెస్ పార్టీకి తాను ఒక్కడే అంతా అయి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో కేంద్రంలో వరుసగా రెండుసార్లు గెలిపించి ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా అధికారంలోకి వచ్చిన తక్షణమే రైతులకు ఉచిత విద్యుత్తు ఫైల్ పై సంతకం పెట్టిన జనహృదయనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. వైయస్సార్ పాలన కు ముందు ఏడు సంవత్సరాల పాటు వర్షాలు లేక కరువు కాటకాలతో అల్లాడిపోయిన మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజన్న కాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండి రైతులు కూలీలు సంతోషంగా జీవించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్ మద్దినేనిబాలగోపాల్ దొడ్డ శ్రీనివాస్ భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు చల్ల మల్లయ్య రబ్బానీ పాషా జక్కంపూడి వెంకటేశ్వర్లు నాగండ్ల జగ్గయ్య మొగిలి శ్రీను గుగులోత్ రవి మేకల లక్ష్మీనారాయణ బాదావత్ నాగరాజు శీలం పుల్లయ్య జలగం శ్రీను రాయల నాగ శంకర్ గుగులోత్ కిషన్ కొమ్మినేని అప్పారావు బండి ఎల్లయ్య బి దాన్య గుగులోత్ కిషన్ హరిదాసు బొగ్గరపు పాల్గొన్నారు.

# డాక్టర్ జగదీష్ బాబుకు ఘన సన్మానం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం లయన్స్ క్లబ్ చైర్మన్ గా నియమితులైన ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కే జగదీష్ బాబును ఆయన మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఉషోదయ హాస్పిటల్లో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను తెలంగాణ బీసీ జేఏసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పెరుగు వెంకటరమణ యాదవ్ నాయకులు గాదర బాబు జమ్మి వీరబాబు గుడిపూడి కృష్ణ దారా సంజీవరావు చెరుకుపల్లి రాజు నరేంద్ర దరిపల్లి వీరబాబు ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జగదీష్ బాబు సారథ్యంలో లైన్స్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షిం చారు.ే సవా భావం కలిగిన జగదీష్ బాబు ఈ భాధ్యతలు చేపట్టడం వల్ల ఎంతో మందికి మేలు జరుగుతుందన్నారు.

# లక్ష్మీదేవికాల్వ బస్సు పునరుద్ధరణ



**అడ్డగూడూర్, అక్షిత ప్రతినిధి:**

అడ్డగూడూరు మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కృషితో సూర్యాపేట డిపో బస్సు మంగళవారం పునరుద్ధరణ జరిగింది. లక్ష్మీదేవికాల్వ, ధర్మారం, అడ్డగూడూరు మండల ప్రజలు ఎమ్మెల్యే మందుల సామేలుకు ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ కు కష్టమొస్తే బిఆర్ యస్ కార్యకర్తలు అండగా నిలుస్తారు!

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

స్థానిక నేరేడుచర్ల మండల కేంద్రం నందు బిఆర్ యస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ...ఒక పత్రిక రాసిన గబ్బు రాతల పట్ల బిఆర్ యస్ కార్యకర్తలు స్పందిస్తే కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వచ్చిన నష్టమేంటో చెప్పాలి అని,ఏకంగా బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు రాంచందర్ కూడా నేరుగా అతనికి కి వత్తాసు పలకడం చూస్తుంటే ఈ దొంగ నాటకంలో బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకు వ్యతిరేకంగా పావులు కలుపుతున్నాయన్న విషయం ఇట్టే స్పష్టమవుతుంది అని, తస్మాత్ %శ్రీ%జాగ్రత్త తెలంగాణ, మళ్లీ ఆంధ్రోళ్ల చేతిలో తెలంగాణని పెట్టే ప్రక్రియ మొదలైంది. తెలంగాణకు కేవలం బిఆర్ యస్ మాత్రమే శ్రీరామరక్ష అని తెలంగాణ కు కష్టమొస్తే బిఆర్ యస్ కార్యకర్తలు అండగా నిలుస్తారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ యువజన విభాగం నాయకులు పెరుమాళ్ళ సతీష్ కుమార్, జీలకర్ర రామస్వామి, నియోజకవర్గ గిరిజన నాయకులు లావుద్యా శ్రీను నాయక్, బిఆర్ యస్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు ఎండీ హుస్సేన్, పొన్నం సుదీర్ గౌడ్, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం ఈవో పై దాడిని ఖండించిన కొమురవెల్లి ఆలయ ఉద్యోగులు

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

దేవాదాయ ధర్మాదాయ శాఖ, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, భద్రాచలం ఈ ఓ పై దాడులని ఖండించిన శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ఉద్యోగుల యూనియన్, కొమరవెల్లి. భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కు సంబంధించిన పురుషోత్తపట్నం గ్రామంలో గల భూములు పరిరక్షించేందుకు వెళ్లిన ఈవో రమాదేవి మరియు , సిబ్బందిపై దాడులు చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, అట్టి దాడులను శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆలయ ఉద్యోగుల యూనియన్, కొమురవెల్లి తరపున తీవ్రంగా ఖండించడం జరిగింది.భద్రాచలం దేవస్థానమునకు చెందిన దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది మరియు కార్యనిర్వహణాధికారి పై దాడికి కారణమైన వారిని చట్ట పరంగా శిక్షించాలని మరియు ఇట్టి విషయం లో ప్రభుత్వం చొరవ తీసుకుని ఆలయ భూములు కాపాడుకొనుట కోసం ఉద్యోగులకు తోడ్పాటు అందించగలరని కోరారు. ఈ కార్యక్రమం లో ఆలయ యూనియన్ అధ్యక్షులు పడిగెన్న గారి ఆంజనేయులు, ఏ ఈ ఓ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున,అర్చకులు, ఇతర మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన... ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం రోజున జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని... ప్రమాదవశాత్తు జారిపడి యశోద ఆసుపత్రిలో చికిత్స పొందిన... తన నివాసంలో కలసి పరామర్శించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య... త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ఆకాంక్షించారు.



# స్కూల్ యూనిఫాం కాంటాక్ట్ ఇతర ప్రాంతాల వారికి ఇస్తున్న పి.వో లు ..

## ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్న శేరిలింగంపల్లి నియోజక వర్గ స్థానిక మహిళలు..





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

స్కూల్ యూనిఫాం ను పొదుపు సంఘాల ద్వారా కుట్టించడం వలన వారి ఉపాధికి భరోసా పొందే ముఖ్య ఉద్దేశ్యమును పక్కకు పెట్టి ఇతర ప్రాంతాల వారికి కాంటాక్ట్ ఇచ్చి జి హెచ్ ఎం సి ప్రాజెక్టు అధికారిని లు తప్పు దోవ పట్టించుచున్నారు అని శేరిలింగంపల్లి లో గత కొన్ని సంవత్సరాలు గా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫాం లు కుట్టి ఉపాధి పొందుతున్న స్థానిక మహిళలలు ప్రెస్ మీట్ పెట్టి మరి వారి సమస్యలను ఏకరువు పెట్టారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి మహిళా దినోత్సవ దినం సందర్భంగా.. మహాలక్ష్మి మహిళా శక్తి అనే కార్యక్రమ నిర్వహణ సభ లో కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనే సంకల్పంతో ఉంటే అధికారుల నిర్వాకం వల్ల స్థానికంగా ఉన్నా పేద మహిళల ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని మహిళలు వాపోయారు.. స్థానిక మహిళలల కి ఉపాధి అవకాశాలు కల్పించ కుండా ఇతర ప్రాంతాల వారికి ఇవ్వడం పై స్థానిక కార్పొరేటర్ లు ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ల దృష్టి కి తీసుకువచ్చిన వారి మాటలను సైతం లెక్క చేయడం లేదని వారు అన్నారు. ఉపాధి లేని మహిలలకు గవర్నమెంటు యూనిఫాం కట్టుటను మహిళా పొదుపు సంఘాలకు జి హెచ్ ఎం సి ప్రాజెక్టు అధికారిని ద్వారా కుట్టుటకు అనుమతి ఇవ్వవలసిన పద్ధతి ఆ దేశాలు జారి చేసే చందానగర్ సర్కిల్ -21 ప్రాజెక్టు అధికారిని విజయలక్ష్మి మరియు శేరిలింగంపల్లి సర్కిల్-20 ప్రాజెక్టు అధికారిని లు నాగమల్లిశ్వరి లు మహళపొదుపు సంఘాల (స్త్రీ శక్తి పొదుపు సంములు) సంభందించిన యు సి డి ద్వారా ఈ స్కూల్ యూనిఫాం కెటాయించేది ఉండగా అనేక సంవత్సరాలుగా ఉన్న స్థానిక మహిళలకు ఇవ్వకుండా వేరె మండలములకు చెందిన వారికి ఇస్తున్నారు అని తెలిపారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధ్యక్షురాలు ఎం. వీణా వారితో కుమ్మక్కు అయ్యి స్థానిక మహిళలలకి అన్యాయం చేస్తున్న విషయము స్థానిక ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్ ల మాటను సైతం లెక్క చేయడం లేదని, స్థానిక పేద మహిళల కి ఉపాధి హామీ కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆశా స్వశక్తి పొదుపు సంఘం అధ్యక్షురాలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

నిరుపేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలని...జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జనగామ మున్సిపాలిటీ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీలోని 21 వ వార్డు కుర్మ వాడ లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందని... కడు నిరుపేద కుటుంబం అయిన మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండని.... పర్ష సాయి అనే దివ్యాంగుడి తల్లిదండ్రులు గ్రీవెన్స్ లో వినతి సమర్పించిన విషయం విదితమే... ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది మంగళవారం.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలనలో భాగంగా.. వారి ఇంటి నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించి.. తొందరగా పూర్తి చేసుకోవాలని సూచించారుదశల వారీగా ప్రభుత్వం నగదును జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మైనార్టీల సమస్యల పరిష్కరించాలి

## -ఖాళీగా ఉన్న ఉర్దు టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

## -మంత్రి అడ్లూరిని కలిసిన పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మైనార్టీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీసీసి సభ్యులు ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ కోరారు.ఈ మేరకు అంబేద్కర్ సచివాలయంలో ఆ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ డీఎస్సీ ద్వారా 1183 పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అందులో భాగంగా ప్రభుత్వం 29.02.2024 నంబరు అయితే శిక్షణ పొందిన ఉర్దూ ఉపాధ్యాయ పోస్టుల 523 పోస్టులు భర్తీ చేసింది. మిగిలిన 672 పోస్టులను గత 16 సంవత్సరాలుగా ఖాళీగాఉన్నాయని వాటిని భర్తీ చేయాలని కోరారు.వీటిని భర్తీ చేయకపోవడంతో ఉర్దూ మీడియం విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని వివరించారు.అంతేకాక ఎస్సీ ఎస్టి బిసి వర్గాల వంటి ఇతర వర్గాల నుండి ఉర్దూ మీడియం శిక్షణ పొందిన ఉపాధ్యాయుల కొరత ఉందని మంత్రికి జావేద్ చెప్పారు.ఒక్క ఉర్దూ మీడియం టీచర్ పోస్టులు మనిహా తెలుగు ఇంగ్లీష్ హిందీ కన్నడ మరాఠీ వంటి ఇతర మాధ్యమాలకు చెందిన 10,000 కి పైగా నోటిఫైడ్ టీచర్ పోస్టులు పూర్తిగా భర్తీ చేవారని చెప్పారు. ఈ విషయంలో ఉరు మీడియం ట్రైన్డ్ టీచర్ల వాస్తవ సమస్యను దయచేసి పరిశీలించి ఖాళీగా ఉన్న 672 ఉర్దూ మీడియం టీచర్ పోస్టుల నియామకానికి వీలైనంత త్వరగా సాధారణీకరించడానికి (డి-రిజర్వ్) అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.అంతే కాక విదేశాల్లో చదువకునే విద్యార్థులకు ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ లోన్స్ ను వెంటనే విడుదల చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో మహమ్మద్ జావేద్ తో పాటు అబ్దుల్ హఫీజ్ బషీర్ సమీర సుల్తానా అన్వర్ ఫాతిమా నిషా సభా అస్మా తబస్సుం ఫహిమిదా బేగం అహ్మదీ బేగం తదితరులున్నారు.



# సిఎం సహాయనిధి చెక్కులు అందించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మంగళవారం హన్మకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ముఖ్య మంత్రి సహాయం నిధి చెక్కులను లబ్ధిదారులకు 28లక్షల16వేయిల 600 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు సిఎం సహాయనిధి అండగా ఉంటుందని పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని కొండా మురళి అన్నారు. పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకొని ఎంతో ఇబ్బందులు పడి బయటకు వచ్చినకా ఆ పేద ప్రజలకు ప్రభుత్వం నుండి సహాయం అందేలా వారికి అండగా ఉండేందుకు గాను హాస్పటల్ అయిన ఖర్చులో 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ఇవ్వడం జరుగుతుంది అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అన్నారు.కార్యక్రమం లో లబ్ధిదారులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో మానసిక దృక్పథాన్ని పెంపొందించడానికి స్ఫూర్తి

## కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులకు అవగాహన కల్పన



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు గత విద్యా సంవత్సరం నుండి స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్న అంశాల ఆధారంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదచే ప్రత్యేకంగా స్ఫూర్తి కార్యక్రమం రూపొందించడం జరిగింది. స్ఫూర్తి కార్యక్రమాల్లో భాగంగా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులలో జీవిత నైపుణ్యాలు, విద్యతో పాటు ఈ వారం స్ఫూర్తి కార్యక్రమంలో ప్రత్యేకంగాఆర్థిక అక్షరాస్య పై విద్యార్థుల్లో కల్పించేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకుజిల్లాలోని 118 ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాస్థాయి మండల ప్రత్యేక అధికారుల, సంబంధిత విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో అనుభవం కలిగిన విశ్రాంత అధ్యాపకులు, బ్యాంక్ అధికారులు, జర్నలిస్టులుస్ఫూర్తి కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థుల్లో ఎదురయ్యే సమస్యలు, పోటీ తత్వం, ఒత్తిడిలో సమయం స్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంచుకోవడంతో పాటు విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత పై డబ్బులు ఎలా నిర్వహించాలో, బ్యాంకింగ్ వ్యవస్థ నిర్వహణ,బడ్జెట్ ఎలా వేయాలో, పొదుపు ఎలా చేయాలి, అప్పులు ఎలా తీర్చాలి, తెలివైన పెట్టుబడులు ఎలా పెట్టాలి, ఆర్థికంగా సురక్షితంగా ఉండటానికి ఆర్థిక అక్షరాసత్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మంగళవారం జిల్లావ్యాప్తంగా నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమాల్లో దుగ్గొండి మండలం నాచినపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొనగా, శంభునిపేట తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రాయపర్తి లోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, 13 మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాలలో పూర్తి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు హార్థిక అక్షరాస్యతతో పాటు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేను డబ్బును తెలివిగా ఉపయోగిస్తానని, క్రమం తప్పకుండా పొదుపు చేస్తానని మరియు ఆర్థిక మోసాల నుండి నన్ను నేను రక్షించుకుంటానని, బాధ్యతాయుతమైన మరియు తెలివైన పౌరుడిగా ఎదగడానికి నాకు సహాయపడే అలవాట్లను నేను పెంచుకుంటానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి జడ్పీ సీఈఓ రామిరెడ్డి జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ దాసరావు లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, బరిగెల శివ, మండల ప్రత్యేక అధికారులు, ప్రాధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు...

## జగన్ అభిమాని బొడ్డు ప్రవీణ్....



**జనగామ/ బచ్చున్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చున్నపేట మండలంలో మంగళవారం రోజున ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు జరిగాయి... కేసిరెడ్డిపల్లి, బండా నాగారం గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని... అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పలకలు, పండ్లు అందించి, కేక్ కట్ చేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమాని బొడ్డు ప్రవీణ్ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ను అధికారంలో నిలిపి ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధికి సంక్షేమనికి నిదర్శనమైన పథకాలను రైతులకు ఉచిత కరెంటు, ఆపధకాలంలో వున్నవారికి 108 వాహనం సర్వీస్, పేదల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ, ఇండ్లు లేని నిరుపేదలుకు ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరవేసి వారధి మీసేవ, భూములపైన సమగ్ర సర్వే చేయించి తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ఆర్ ఓ ఆర్ చట్టం... ఇలాంటి ఎన్నో పథకాలను భావితరాల భవిష్యత్తుకు బాటలు వేసి,అమలు చేసిన గొప్ప నేత అని కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి నీటిపారుదల పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తెలంగాణలో ప్రాణహిత చేవెళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు శంకుస్థాపన చేశారు.

# కాకతీయ యూనివర్సిటీ పీజీ లో గోల్డ్ మెడల్ ఎంపిక

## - ఆడిటోరియం లో 23వ స్నాతకోత్సవం వేడుకలు

## - తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న కళ్లెం ధనోజ

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

కాకతీయ విశ్వవిద్యాలయం పీజీ లో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించిన వారికి గోల్డ్ మెడల్ ప్రకటించారు. ఈ మెడల్ రామన్నపేట కు చెందిన కళ్లెం ధనోజ ఎంపికయ్యారు. సోమవారం నాడు యునివర్సిటీ ఆడిటోరియం లో జరిగిన 23వ స్నాతకోత్సవం వేడుకలలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మరియు యునివర్సిటీ వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా అందజేశారు. ధనోజ మాట్లాడుతూ ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో జన్మించి యూనివర్సిటీలలో విద్యను అభ్యసించి ఇలాంటి మెడల్ లు పొందడం ఎంతో సంతోషంగా ఉన్నదని, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.






# జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

ఈనెల తొమ్మిదో తేదీ న జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా



కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. ఈరోజు కొమరవెల్లి శాఖ సమావేశం సార్ల నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అతి తక్కువ సీట్లతో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను కాలరాస్తూ బడ కార్పొరేట్ సంస్థలైన ఆదాని అంబానీలకు అధిక లాభాలు సమకూర్చే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల హక్కులకు ప్రమాదంగా ఉన్నటువంటి ఈ యొక్క లేబర్ కోడ్లను తీసుకువచ్చి తిరిగి 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగాన్ని మొత్తం నిర్వీర్యం చేసి బడా కార్పోరేట్ సంస్థలకుచౌకగా కట్టపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని. వేలాది పరిశ్రమలు మూతబడి లక్షలాది కార్మికులు నడిరోడ్డున పడ్డారని, సంఘం పెట్టుకునే హక్కు ,సమ్మె చేసే కార్మికులను బానిసత్వంలోకి నెట్టే కార్యక్రమం మోడీ చేస్తున్నాడని ఆయన అన్నారు.

# సిద్ధుల గుట్టలో తలనీలాల వేలం పాటలు...

**జనగామ/బచ్చున్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం కొడవటూర్ గ్రామం బచ్చున్నపేట మండలం జనగాం జిల్లా నందు మంగళవారం రోజున తలనీనాలు పోగుచేసుకున్న వేలం నిర్వహించగా రూపాయలు 2,35,500/- లను వేలంపాట ద్వారా దక్కించుకున్నారు. నడిగోటు చిరంజీవి గ్రామం కొడవటూర్ మండలం బచ్చున్నపేట జనగాం జిల్లా వాస్తవ్యులు హెచ్చు పాట పాడి గత సంవత్సరం కన్నా 3500/- ఎక్కువగా వచ్చి నట్లు దేవాదాయ కార్య నిర్వహణ అధికారి చిందం వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు వెంకటలక్ష్మి, ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ, చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ఈవో చిందం వంశీ, ధర్మకర్తలు, అర్చక బృందం దేవాదాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## 10 గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలి మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, జూలై 8 అక్షిత ప్రతినిధి :**

కార్మిక కర్షక రైతన్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు దాటిందని అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసి ప్రజలపై భారాలు మోపుతున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వాలకు తీసుపోనీ విధంగా ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. కార్మిక హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తుందని విమర్శించారు. కొత్త చట్టాల వల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ చట్టాలు ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో కొత్త చట్టాలు అమలు చేసేందుకు చూడడం సరైనది కాదన్నారు. మోడీ చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నామని ఒకపక్క చెపుతూనే మరొక తెలంగాణలో 10 విధానాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందనీ తక్షణమే ఆలోచనలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త చట్టాల రద్దు కోసం నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, కర్షకులు, రైతులు, ఉద్యోగులు, ఉపాధి కూలీలు, సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం.రవినాయక్, నాయకులు బావాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, పి.సత్యనారాయణరావు, చౌగాని వెంకన్న పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ల రద్దు కోరుతూ సమ్మె

**మిర్యాలగూడ జూలై 8 అక్షిత ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా వివిధ కార్మిక సంఘాలు, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ డిమాండ్ల సాధన, సమస్యల పరిష్కారానికి, 4 లేబర్ కోడ్ల రద్దు కోరుతూ ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పాల్గొంటున్నదని, విజయవంతం చేయాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బొంధు పార్వతి, స్వరాజ్యం జిల్లా కమిటీ సభ్యురాలు రషిద, గాయం ప్రమీల, ఇంద్రపల్లి సైదమ్మ, డివిజన్ కార్యదర్శి తుడి అరుణ, ప్రమీల, రాధాబాయి, లక్ష్మిలు మంగళవారం మాట్లాడుతూ అంగన్వాడీలను కార్మిక చట్టం పరిధిలోకి తీసుకురావాలని, టీచర్లు, హెల్పర్లను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం టీచర్లకు రూ.32,000, హెల్పర్లకు రూ.26,000లు ఇవ్వాలని, 45, 46వ ఐఎల్సి ప్రకారం ఇఎస్ఐ, ఇపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, ఐసిడిఎస్ ను రద్దు చేసే ఆలోచన విరమించాలని, ప్రైవేటీకరణ ఆలోచన విరమించాలని, ఐసిడిఎస్ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను కొనసాగించాలని సమ్మెలో పాల్గొంటున్నట్టు తెలిపారు.

# అపర భగీరథుడు వైఎస్ ఆర్... మాజీ సర్పంచ్ ఎర్నేని

**కోదాడ అక్షిత ప్రతినిధి**

అపర భగీరథుడు నాలుగు తరాలు గుర్తుండి పోయే నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట్ రత్నం బాబు అన్నారు. మంగళ వారం మాజీ సీఎం స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పట్టణం లోని వైఎస్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు రెండు రూపాయల కు కిలో బియ్యం,108, ఆరోగ్య శ్రీ,ఫీజ్ రీ అంబరెస్ మెంట్, వృద్ధాప్య, వితంతు వికలాంగుల పింఛన్ లు, ఉచిత విద్యుత్ అమలు చేసి ప్రజల గుండె ల్లో సంక్షేమ పథకాల ఆరాధ్య దైవం గా నిలిచారని వైఎస్ సేవలను స్మరించారు. ప్రపంచం ఉన్నంత కాలం వైఎస్ పేరు శాశ్వతంగా ఉంటుందన్నారు. రైతుల పక్ష పాతి గా నిలిచి వ్యవసాయం పండుగ లా మార్చిన రైతు బంధవుడన్నారు. వైఎస్ ఆశయాలను సాధించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణా రావు, చామర్తి బ్రహ్మం నెమ్మది ప్రకాష్, దేవ మణి మైలారి శెట్టి భాస్కర్,గంధం పాండు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గురువన్నపేటలో వన మహోత్సవం

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలంలో గల గురువన్నపేట గ్రామం లో మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుక కరుణాకర్ మాట్లాడుతు రాష్ట్రం లో ఉండాల్సిన అటవీ శాతం తక్కువ గా ఉందని, అటవీ సంపద ని పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. పెట్టిన ప్రతి మొక్కని కాపాడాలని, ప్రతి ఒక్కరు 6 మొక్కలు కనీసం పెంచాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఫీల్డ్ అసిస్టెంట్ కనకయ్య, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లో స్కాంను నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండలంలో లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లో కాంగ్రెస్ నాయకులు చేతివాటం ప్రదర్శించారని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం నాడు స్థానిక రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేముల వీరేశం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గంలో, మండలంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని మతిభ్రమించి ఆరోపణలు చేస్తున్నారని మీరు వస్తే 18 నెలల నుండి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు కళ్లకు కట్టినట్టు చూపిస్తామని తెలిపారు. మండలంలో 684 ఇండ్లు మంజూరయ్యాయని రేపు కొన్ని గ్రామాలలో ఎమ్మెల్యే వేముల వీరేశం కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తారని తెలిపారు. ఉత్తటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయని రామన్నపేటలో 8 ఇండ్లు నిర్మాణానికి తుది దశలో ఉన్నాయని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం కలిసి రామన్నపేటలో నిరుపేద ఇంట్లో సన్న బియ్యంతో అన్నం తిని వారికి ఇల్లు మంజూరు చేశారని ఆ ఇల్లు నిర్మాణ దశలో ఉన్నదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పేదలలో నిరుపేదలకు మొదటి దశలో మంజూరయ్యాయని రెండవ దశలో మిగతా వారికి మంజూరు అవుతాయని ఎవరు అధైర్యపడవద్దని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలను దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నారని తుంగతుర్తి నియోజకవర్గం నుండి పైలట్ ప్రాజెక్టుగా కొత్త రేషన్ కార్డులు త్వరలోనే అందజేస్తారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం,రైతు రుణమాఫీ, 200 యూనిట్ కరెంటు ఉచితం, 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ప్రజల నుంచి వచ్చే ఆదరణ చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపిస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాయ మాటలు ప్రజలు నమ్మరని అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు మాట్లాడాలని లేకుంటే ప్రజలలో ఆదరణ కోల్పోయి కనుమరుగైతారని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల్లో ప్రజలు ఆనందంగా ఉన్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే గెలుపు అని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ, గురుజాల అంజిరెడ్డి,గోదాసు పృథ్వీరాజ్,వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేష్, బొడ్డుపల్లి లింగయ్య, కోట సుధాకర్,కూనూరు కృష్ణ,ఎర్ర శేఖర్ గౌడ్,సాల్వేరు లింగం, గొలుసుల ప్రసాద్,కొమ్ము శేఖర్, మేడి శంకర్, గురుకు శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

